


317576

The Andhra Patrika, Madras. | Regd. No. M. 1118 Vol. 36 No 217 THURSDAY 10th NOVEMBER 1949 వెల ఒకఅణా | Founder: K. NageswaraRao

బ్రిటిష్ ప్రధాని అట్లీతో భారత ప్రధాని నెహ్రూ ఆంతరంగిక గోష్ఠి

కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో అక్టోబరు 31 న పండిట్ నెహ్రూ అత్యంత ప్రధానమైన ఉపన్యాసం చేశారు. ఆ సందర్భంలో తీసినఫోటో (మరికొన్ని ఫోటోలు 6 వ పేజీలో) ఫోటో ఐ. యస్. ఐ.

ప్రధానమైన చర్చ జరిగి నట్లు పరిశీలకుల భావన

కోశాంగ శాఖమంత్రి క్రిప్సు విందు: క్లారిడ్జిహొటలులో ఈడెన్ సంభాషణ

లండన్, నవంబరు 8: భారతప్రధాని పండితనెహ్రూ నేడు బ్రిటిషు ప్రధాని అట్లీ, ఆర్థికమంత్రి క్రిప్సు, పార్లమెంటు ప్రతికూల పక్ష ఉపనాయకుడు ఆంథోనీ ఈడెన్‌లను విడివిడిగా కలుసుకుని సంభాషణలు జరిపారు. వీరు ఏ విషయాలను చర్చించారో అన్న విషయంమీద అధికారవర్గాలు మౌనం వహిస్తూ అవి కేవలం వ్యక్తిగతమైన పరామర్శలని మాత్రం అంటున్నారు. ఈ సంభాషణలలో పండితనెహ్రూ తన అమెరికా పర్యటనను గురించి తన అభిప్రాయాలను వివరించినట్లు తెలుస్తున్నది.

బ్రిటిష్‌మంత్రులు ఇప్పుడు నెహ్రూతో ప్రత్యేకంగా చర్చించవలసిన ముఖ్య విషయాలేవీ లేవని బ్రిటిష్ అధికారులు అంటున్నప్పటికీ, పండిత నెహ్రూ వారితో తన పర్యటనకు సంబంధించిన సాధారణాంశాలనేకాక, పర్యటనలో తాను అమెరికన్, కెనేడియన్ ప్రతినిధులతో సంభాషించినప్పుడు వచ్చిన కామన్వెల్తు సమస్యలనుకూడా వివరించినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. ఇండోనీసియా రాజ్యాంగపరిణామం, ఇండోచైనా పరిస్థితి, ఆసియాలో టిబెట్ ప్రాధాన్యత, కమ్యూనిస్టు చైనాను గుర్తించే సమస్య మొదలైనవాటి విషయమై వారు చర్చించి ఉంటారని తెలుస్తున్నది.


ప్రధాని అట్లీతో పండిత నెహ్రూ నేటి మధ్యాహ్నం దీర్ఘకాలం సంభాషించాడు. రేపు మధ్యాహ్నం అట్లీ ఆయనను వ్యక్తిగతంగాఎట్లాగూకలుసుకొనబోతూనే ఉండగా ఇంతసేపు మాట్లాడటానికి చాలా ముఖ్యమైన కారణమే ఉండి ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. పండిత నెహ్రూ ఆదివారంనాడు ఇండియాకు బయలుదేరే లోపుగా ఆయనతో మరొకసారి దీర్ఘ సంభాషణ జరపాలన్న అభిలాషను అట్లీ వెల్లడించాడని విశ్వసనీయ వర్గం ఒకటి తెలియజేసింది.

ఆర్థిక మంత్రి క్రిప్స్ నేడు తన ఇంటిలో పండిత నెహ్రూకు అల్పాహారవిందు చేశాడు. అందులో ఇందిరా గాంధీ, క్రిప్స్‌సతి పాల్గొన్నారు. ఇటువంటి కుటుంబవిందులో స్టర్లింగ్ బాకీలు మొదలైన సమస్యలను చర్చించటం జరగదని ఖజానాశాఖ ఉద్యోగులు తెలియజేస్తున్నారు.

బ్రిటిష్ పార్లమెంటులో ప్రతికూలపక్ష ఉపనాయకుడు ఆంథోనీ ఈడెన్ నేడు క్లారిడ్జెస్ హోటల్లో పండిత నెహ్రూను కలుసుకున్నాడు. అది కేవలం మర్యాద కొరకేననీ, పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు అతిథులకు గౌరవం చూపించటం ఆచారమేననీ అంటున్నారు.

(4 వ పేజీచూడుడు)

ఇండో చైనాలో ఫ్రెంచి సేనల విజృంభణ



చైనాకమ్యూనిస్టులుసరిహద్దును సమీపిస్తున్నకొద్దీ తీవ్రమైన కట్టుదిట్టాలు

సైగాన్, నవంబరు 8: వీట్‌నాం సరిహద్దులమీదికి చైనా కమ్యూనిస్టులు ముంచుకు వస్తున్నకొద్దీ, ఇండో చైనాలో కమ్యూనిస్టు సైన్యాలమీద ఫ్రెంచిసైన్యాలు తీవ్రంగా ధ్వజమెత్తుతున్నాయి.

ఇండో చైనా సరిహద్దులను బాగా బలపరచి, టాన్కిన్ డెల్టా ప్రాంతంనుంచి వీరిని తరిమి పారద్రోలే ప్రయత్నంలో ఫ్రెంచిసైన్యాలు ఇప్పుడు పని ప్రారంభించాయి.

గడచిన నెలలో హనాయ్‌కి ఆగ్నేయంగా 60 మైళ్లలోవున్న ఫాట్‌డేన్ ప్రాంతాన్ని ఫ్రెంచిసైన్యాలు లేమునేం లోకి తెచ్చుకున్నాయి ఇప్పుడు అన్నాం పర్వతాలు ఎర్రనది ముఖద్వారము మధ్యనున్న ప్రాంతంలోకి చొచ్చుకుపోవాలని సన్నాహాలు చేస్తున్నారు.

ఇంతకుపూర్వం టాంకిన్‌కు ఉత్తరంగావున్న పర్వత ప్రదేశాలలో నిలుపరించివుంచి ఫ్రెంచిసైన్యాలను డెల్టా ప్రాంతాల్లో కేంద్రీకరించడానికని ఇప్పుడు ఉపసంహరిస్తున్నారు. ఈ ఉపసంహారం ఇప్పటికే పూర్తయిందని, వీరికి తోడుగా ఇంకొక నవ సైన్యాలుకూడా వచ్చాయని ఫ్రెంచివారు ప్రకటించారు.

ఫ్రెంచివారు ఏదో తెలివితేటలతో చేస్తున్నటువంటి ఈ కార్యంవల్ల తిరుగు ఎంతో మేలు జరిగిందని, నిజంగా ఇది తమకు యుద్ధం చెయ్యకుండా వచ్చిన ఒక విజయమని వీట్‌నాం అధికారులు అంటున్నారు.

ఇందువల్ల వీట్‌నాం సైన్యాలకు చైనా నుంచి ఆయుధాలు అందే సౌకర్యాలు ఇప్పుడు ఎక్కువైనాయని ఫ్రెంచివారు [illegible] ఆయినా [illegible] ఎగరలేకుండా [illegible] కాబట్టి వానికోసం

ప్రత్యేకంగా భయపడవలసిన అవసరం ఏమీ లేదనికూడా వీరు అంటున్నారు.

ప్రస్తుతం వీట్‌నాం గెరిల్లాలు సరిహద్దులలో తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఇవి ఈశాన్యమూలంగా వున్న సరిహద్దులు తేపతేపకు మొలకెత్తిన సైర్యంతో వారు ఫ్రెంచి స్థావరాలపై దాడులు చేస్తున్నారు.

ఇటువంటి ఒకదాడిలో వారు లాంగ్సన్‌కు, టీన్‌యోన్‌కు మధ్య ఒకరోడ్డును ఛేదించారు.

ఇక్కడకు చైనా కమ్యూనిస్టు సైన్యాలు చేరుకున్న అనంతరం వీరు హాయ్ అనే పట్టణంమీద పెద్ద ఎత్తున దండయాత్ర ప్రారంభించ వచ్చునని ఫ్రెంచివారు అంటున్నారు.

ఈ హాయ్ అన్నాంలో వున్నది.

"లడక్‌ను కాశ్మీరునుంచి విడదీసి కేంద్రపాలిత ప్రాంతం చేయాలి"

స్థానిక బౌద్ధాచార్యుని ప్రకటన

కాశీ, నవంబర్ 9: లడక్‌ను కాశ్మీర్‌నుంచి విడదీసి భారత కేంద్ర ప్రభుత్వపు పరిపాలన క్రిందికి తీసుకోవాలని లడక్ ప్రధాన బౌద్ధాచార్యులు బాకుల్ గారు ఈ వేళ ఇక్కడ ప్రకటించారు.

ప్రధాన బౌద్ధాచార్యులవారు, గౌతమ దేవుని అస్థినిక్షేపాలనూ, తన్నిష్యులైన సారిపుత్ర మొగ్గలానాల అస్థినిక్షేపాలనూ సేవించే నిమిత్తం నిన్న [illegible] ఇక్కడికి వచ్చారు. ఈ అస్థినిక్షేపాలకు జరిగిన ఆహ్వానమహోత్సవంలో పాల్గొనటానికే ఆయన బయలుదేరారు. కాని విమానయంత్రం చెడిపోవటం చేత సకాలంలో అందుకో లేకపోయారు.

ప్రార్థనల అనంతరం, వారు మహాబోధి సంఘానికి, లేహ్‌లోని 'బుద్ధభగవాన్ సంఘం' తరపున 5001 రూపాయల విరాళాన్ని ప్రకటించారు. సారనాథ్‌లో ఒక [illegible] రామాన్ని నిర్మించాలనే అభిలాష వున్నట్లు ప్రకటించారు. ఈ అస్థినిక్షేపాలను ఒకసారి లేహ్‌కు తీసుకువస్తే బాగుంటుందన్నారు. ప్రార్థనల సమయంలో యేర్పాటు చేయబడిన బహిరంగ సభలో ప్రసంగించుచూ బౌద్ధాచార్యులు ఇలా అన్నారు

'లడక్‌ను కాశ్మీరునుంచి విడదీయాలనీ, దానిని భారతప్రభుత్వం చేపట్టి కేంద్ర

(4 వ పేజీ చూడుడు)

విజయవాడనుంచి మచిలీపట్నానికి రైళ్లు

రాకపోకల ప్రారంభం

చెన్నపట్నం, నవంబరు 9: గుడివాడ మచిలీపట్నం మధ్య రైలుమార్గం మరమ్మతులయిందనీ, విజయవాడనుంచి మచిలీపట్నానికి రైళ్ళ రాకపోకలు జరుగుతున్నాయనీ ఎం. ఎస్. ఎం. రైల్వే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు ప్రకటన.

జైలుమార్పుకై గాడ్సేకోరిక నిరాకరణ

అంబాలా, నవంబరు 8: నాథూరామ్ వినాయక్ గాడ్సే తనను తన జన్మదేశంలో ఉరి తీయవలసిందనీ, అలాగయితే తన బంధువులను చూడడానికి వీలవుతుందనీ, భారతప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నాడట. కాని భారత ప్రభుత్వం గాడ్సే కోరిక నిరాకరిస్తూ సమాధానంవ్రాసిందని తెలుస్తున్నది.

పర్షియా రష్యాసరిహద్దు సంఘర్షణ: 7 గంటల సేపు కాల్పులు: ముగ్గురు రష్యన్ల మరణం

టెహరాన్, నవంబరు 8: గత శనివారం నాడు రష్యా సైనికులు పర్షియా సరిహద్దుల్లో ఒక స్థావరంమీద కాల్పులు సాగించారు.

ఈ కాల్పులకు ఫలితంగా ఇద్దరు పర్షియన్ సైనికులు, చనిపోయారు. మరి కొంతమంది గాయపడ్డారు.

పర్షియన్ అధికారులు ఈ విషయాన్ని నేడు వెల్లడి చేశారు.

కాస్పియన్ సముద్ర రేవు పట్టణం ఆస్టారాకు ఉత్తరంగా బాగ్చైజ్ పరాయ్ అనే ప్రదేశం వుంది. ఇచ్చటనే రష్యనులు కాల్పులు సాగించడం, తిరిగి పర్షియన్ సైనికులు మళ్లీ కాల్చడం జరిగింది. ఈ విధంగా 7 గంటలసేపు కాల్పులు జరిగాయి.

ఇరుపక్షాలవారు అదనపు సైన్యాలను తెప్పించుకొన్నారు. కాని చివరకు రష్యనులు వెనక్కు తిరిగి పోయినారు.

ఈ పోరాటంలో 3 గురు రష్యను సైనికులు మరణించినట్లు తెలుస్తున్నది.

సరుకు ఎగుమతివృద్ధికి సంపూర్ణ సౌకర్యాలు

సుంకాల సడలింపు: ప్రత్యేక సలహాసంఘ సిఫార్సులకు భారతప్రభుత్వామోదం

న్యూఢిల్లీ, నవంబరు 8: ఎగుమతి వ్యాపారాభివృద్ధి సలహాసంఘం చేసిన సిఫార్సులను భారతప్రభుత్వం స్వీకరించిందనీ, ఈ కార్యక్రమమును నిర్వహించే బాధ్యతను ఎగుమతుల చీఫ్ కంట్రోలరుకు అప్పగించడమైనదనీ చెబుతూ భారతప్రభుత్వ వాణిజ్యశాఖ నేడొక ప్రకటన చేసింది.

పశువధను నిర్విచక్షణగా నిలిపివేయడంవల్ల తోళ్ల ఎగుమతి వ్యాపారం దెబ్బతింటుందని కమిటీవారు హెచ్చరికచేసిరి. ఈ హెచ్చరికను రాష్ట్రప్రభుత్వాల దృష్టికి తెచ్చి దానిని వీలైనంతవరకు పాటించేట్లు చేయడానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నించగలదు.

కమిటీ సిఫార్సులను పురస్కరించుకొని భారత ప్రభుత్వం చేసిన కొన్ని ప్రధాన నిర్ణయాలు ఇవి:—

1 జట్టివ్యాపారం వస్తూత్పత్తికి ప్రతిబంధకంగా పరిణమిస్తున్నది గనుక దానిని నిగ్రహించడానికి ప్రభుత్వం ప్రయత్నించగలదు. జనపనార సరుకులతో జట్టి వ్యాపారం సాగించడం ఇదివరకే నిషిద్ధమైంది.

2. ఎగుమతి కంట్రోల్సును ముఖ్యంగా తయారీసరుకు మీది కంట్రోల్సును వీలైనంతవరకు సడలించడం అవుతుంది.

3 ఎగుమతి లైసెన్సుల జారీకి సంబంధించిన కార్యకలాపాన్ని వీలైనంత సంక్షేపంచేసి సుకరం చేయడానికి ప్రయత్నించడం అవుతుంది.

4. ఎగుమతి కోటాలు పూర్తిగా నిండేవరకు సరుకుల ఎగుమతిని నిరాఘాటంగా సాగనివ్వడం అవుతున్నది.

5. స్టెర్లింగు ప్రాంతమునుంచి దిగుమతి చేసిన సరుకుతో స్వదేశంలో తయారుచేసే వస్తువులను ఇతర దేశాలకు వీలైనంత విరివిగా ఎగుమతి చేయించడానికి ప్రయత్నించడం అవుతుంది. ఈ వ్యాపారానికి ప్రభుత్వం తన చేతిలో ఉన్నంతవరకు ప్రోత్సాహం ఇస్తుంది.

6. ఎగుమతి వ్యాపారస్థులకు, ఎగుమతి సరుకు ఉత్పత్తిదార్లకు, ముడిసరుకుపై విషయంలోను లైసెన్సుల గ్రాంట్ల విషయంలోను రవాణా సౌకర్యాలవిషయంలోను సర్వసౌకర్యాలు కల్పించడం అవుతుంది.

7. సరుకు నాణ్యం తగ్గకుండా తగిన కట్టుదిట్టాలు చేయడం అవుతుంది.

8. ఎగుమతి సుంకాలను అవసరమైన సందర్భాలలో సవరించడం అవుతుంది.

9. ఎగుమతి సరుకుపై ఇకమీదట రాష్ట్రంలోను విక్రయపుపన్ను ఉండదు.

10. ఎగుమతి సరుకు ఉత్పత్తిలో ఉపయోగించే ముడిసరుకులమీద సుంకాలను వీలైనంతవరకు తగ్గించడం అవుతుంది.

11. ఆదాయపుపన్ను ఇకమీదట పూర్తిగా తగిలే ఎగుమతి వ్యాపారస్థులకు రాయితీలు ఇవ్వడానికి ప్రయత్నించడం అవుతుంది.

అసలు సమస్య ఈ ఉపశమనలతో తీరేదికాదనీ, వస్తూత్పత్తి అధికం చేయడమే ఈ సమస్యా పరిష్కారానికి సాధనోపాయమనీ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

కమిటీవారు చేసిన ఇతర సిఫార్సులనుకూడా ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించి త్వరలోనే నిర్ణయాలు చేయగలదు.

ఎగుమతి వ్యాపారాభివృద్ధికి తీసుకోవలసిన చర్య లేమిటో సూచించగలందులకై ఈ సలహాసంఘం ఏ. డి. గోర్వాలా గారి అధ్యక్షతన గత జూలైలో నియమించబడినది. సలహాసంఘం ఇటీవలనే తన నివేదికను అందజేసింది.

ఆగ్నేయాసియా సమస్యలపై కాన్బెరాలో సమావేశం

కాన్బెరా, నవంబరు 8: జపానుతో త్వరగా సంధి ఒడంబడిక వ్రాసుకోవడానికి ఎంతవరకు అవకాశం ఉన్నదీ పరిశీలించడానికీ, ప్రాగ్దక్షిణ ఆసియా సమస్యలను చర్చించడానికీ, కాన్బెరాకు సమావేశానికి రావలసిందని బ్రిటన్, న్యూజీలాండ్‌ల ప్రతినిధులను ఆస్ట్రేలియా ఆహ్వానించింది. ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి హెర్బర్టు ఇవాట్ నేడీ విషయమును వెల్లడించారు. బ్రిటిష్ ప్రభుత్వం విదేశాంగ కార్యాలయంలోని దూరప్రాచ్యవ్యవహారశాఖ అధిపతి మేబర్లీ డెనింగ్ బ్రిటన్ తరఫున, న్యూజీలాండ్ విదేశాంగశాఖ కార్యదర్శి ఏ. డి. మాకింటోష్ న్యూజీలాండ్ తరఫున సమావేశానికి హాజరవుతారని కూడా ఆయన వెల్లడించెను.

(గతవారం సింగపూర్‌లో జరిగిన దూరప్రాచ్య బ్రిటిష్ రాయబారుల సమావేశంలో డెనింగ్ పాల్గొనెను) కాన్బెరాలో జరుగనున్న ఈ ఆస్ట్రేలియా, బ్రిటన్ న్యూజీలాండ్ ప్రతినిధుల సమావేశం డా॥ ఇవాట్ అధ్యక్షమున జరుగుతుంది.

ప్రాగ్దక్షిణ ఆసియా పసిఫిక్ ప్రాంతాల పరిస్థితి యావత్తు ఈ సమావేశంలో కూలంకషంగా సమీక్షించబడునని డా॥ ఇవాట్ చెప్పెను. ఇండోనీసియా పరిస్థితినికూడా ప్రతినిధులు పరిశీలించగలరు.

చైనాలో ఆస్ట్రేలియా రాయబారిగా ఉన్న ఫ్రాంక్ ఆఫీసరు, జపాను కంట్రోలు కౌన్సిలులో అధినివేశ రాజ్యకూటమి ప్రతినిధి అయిన పాట్రిక్‌షా, సయామ్, ఫిలిప్పైన్స్, మలయా, ఇండోనీసియాలలోని ఆస్ట్రేలియా రాయబారులు ఈ సమావేశానికి హాజరవుతారు. కమ్యూనిస్టు చైనాయెడ ఆస్ట్రేలియా వైఖరికూడా ఈ సమావేశంలో చర్చకు రాగలదని తెలియుచున్నది.

కాన్బెరాలో హెర్బర్టు ఇవాట్ చేసిన ప్రకటన సారాంశాన్నే లండన్లో బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకడు ఈ వేళ ప్రాస్తున అధికారరీత్యా వెల్లడించెను. ఈ సమావేశాన్ని జరపడంలో ఈ క్రింద చెప్పినవి ప్రధానోద్దేశ్యాలు అయివుంటవని "సిడ్నీ మార్నింగ్ హెరాల్డు" ఈ వేళ వ్రాసింది:—

1. పసిఫిక్ ప్రాంతంలో బ్రిటిష్ అధినివేశరాజ్యకూటమివిధానాన్ని సమన్వయపరచడం.

2. చైనా కమ్యూనిస్టుప్రభుత్వంయెడ ఆస్ట్రేలియా వైఖరిని నిర్ధారించడం.

3. చైనాలో కమ్యూనిస్టుల విజయం ఫలితంగా ప్రాగ్దక్షిణ ఆసియాలో ఏర్పడగల పర్యవసానాలను ఎదుర్కోవడం.

4. జపానుతో సంధి ఒడంబడిక త్వరగా వ్రాసుకుంటేనేగాని దూరప్రాచ్య వ్యవహారాలు కుదుటబడవన్న ఆస్ట్రేలియా అభిప్రాయాన్ని పరిశీలించడం.

5. ఇండోనీసియా సమస్యాపరిష్కారానుకూలంగా పోగుతున్నప్పుడు, బోర్నియో, న్యూగినీలాంటి బ్రిటిష్ భూభాగాలలో ఏర్పడగల పర్యవసానాలను చర్చించడం వగైరాల్లో డెన్నింగ్, ఆఫీసరు ఈ వేళనే డార్విన్‌కు చేరుతారని.

జపాన్ ప్రధాని యొషిడా ప్రసంగం

టోకియో, నవంబరు 8: జపాను ప్రధానమంత్రి షిగేరు యొషిడా ఈ రోజ శాసనసభలో ఉపన్యసిస్తూ, విదేశాలతో ఒడంబడిక సాధ్యమైనంత త్వరగా వ్రాసుకోవలెనని జపాను కాంక్షిస్తున్నదని చెప్పెను. విడిగా పాశ్చాత్యరాజ్యాలతో మాత్రమేగాక, రష్యా, చైనా మొదలైన తక్కిన మిత్రరాజ్యాలతోకూడా శాశ్వత సంధి ఒడంబడిక వ్రాసుకోవాలని ప్రతికూలపక్షాలు ఆందోళన ప్రారంభించినవి. ఈ ఆందోళనకు సమాధానంగా షిగేరు పార్లమెంటులో నేడీ ప్రకటన చేసెను. అమెరికా విరోధానుకూలంగా జపానులో ద్రవ్యోల్బణమును అరికట్టడానికి వీలైందని చెప్పి అమెరికాకు గౌరవపూర్వక కృతజ్ఞతాభివందనములు అర్పించెను. జపానుదేశీయులు అంతర్జాతీయ సమావేశాలకు తరచు ఆహ్వానింపబడడం సంతోషదాయకమనీ, జపానీయులు తాము నాగరకులమని ప్రపంచం ఎదుట మళ్ళీ ఋజువుచేసుకోవాలనీ, ఆయన చెప్పెను.

ఫ్రెంచివలస మెడగాస్కర్‌లో భారతీయుల దురవస్థ

భారతప్రతినిధికార్యదర్శికి ఢిల్లీ ఆదేశం

న్యూఢిల్లీ, నవంబర్ 9: ఫ్రెంచి ప్రభుత్వపు వలస పరిపాలన క్రిందవున్న మెడగాస్కర్ దీవికి వెళ్ళి, అక్కడి పరిస్థితులు తెలుసుకొనవలసిందిగా భారత ప్రభుత్వం, దక్షిణాఫ్రికాలోని భారత హైకమిషన్ కార్యదర్శి ఆర్. టి. చారిగారిని ఆదేశించింది.

ఇటీవల ఫ్రెంచి ప్రభుత్వం మెడగాస్కర్ నుంచి అక్కడి భారతీయులను దేశాంతరం పంపించి వేయటానికి మెడగాస్కర్ గవర్నరుకు విస్తృతాధికారాలిస్తూ ఒక శాసనం చేశారు. ఆ కారణంగా ఈ భోగట్టాతీయ వలసివచ్చింది.

మెడగాస్కర్‌లో దాదాపు 15000 మంది భారతీయులున్నారు. వీరు తరతరాలుగా అక్కడవుండియే వచ్చినవారు. ఇప్పుడు వారంతా చాలా యిబ్బందులు పడుతున్నట్టు వార్తలు వస్తున్నవి. వీరినంతనుండి భారతీయులను మెడగాస్కర్ నుంచి తరిమి వేయాలని ఫ్రెంచి అధికారులు ప్రయత్నించుచున్నారు.

మెడగాస్కర్ భారతీయుల యోగక్షేమాలను చూస్తున్న బ్రిటిష్ కాన్సల్ జనరల్ యీ పరిస్థితిలో యేమీ చేయలేక పోతున్నారని తెలుస్తున్నది.

వివరాలు తెలియగానే భారత ప్రభుత్వం వీరి విషయమై ఫ్రెంచిప్రభుత్వంలో ఆలోచించ ప్రయత్నిస్తున్నది.

"మద్రాసుసమస్యా లేకపోతే 12 ఏళ్ల క్రితమే ఆంధ్రరాష్ట్రం సిద్ధించేది"

నగరాన్ని ప్రత్యేకరాష్ట్రంగా చేయుటకు సుముఖులు కావలసిందని ఆంధ్ర నాయకులకు డాక్టరు పట్టాభి విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

నంద్యాల, నవంబరు 6: రాయలసీమ వాసులకు సర్కారు వాసులు అన్యాయము గావించుచున్నారను ఆరోపణ నిజమైనది గాదనియు, అందులకు కారణము మద్రాసురాష్ట్రపరిపాలనయందు ఆంధ్రులకు ప్రాధాన్యత లేకుండుటయేననియు, అఖిల భారత కాంగ్రెసు సంఘాధ్యక్షులగు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, నిన్నటిసాయంత్రమున యిచటి బహిరంగ సభలో ఉపన్యసించుచూ చెప్పిరి.

రాష్ట్రపతి డాక్టరు భోగరాజు గారు పట్టాభి సీతారామయ్య పంతులు గారు కర్నూలు నుండి నంది కొట్కూరు, ఆత్మకూరు మీదుగా నిన్నటి సాయంత్రము 6 గంటలకు యీ పురమునకు మోటారుకారులో విచ్చేసిరి వారి వెంట కర్నూలు జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీయుత నాయకంటి శంకరరెడ్డి ఎం. ఎల్. సి గారు, రాయలసీమ మహాజన సభాధ్యక్షులగు శ్రీయుత యం. కే. వి. రెడ్డి గారు, శ్రీయుతులు జి. వెంకటరెడ్డి. ఎం. ఎల్. ఏ, నివర్తి వెంకటసుబ్బయ్య ఎం. ఎల్. ఎ, కే. శేషాగిర్యులు వంపతి మల్లికార్జున వెంకటశెట్టి గార్లు, రాష్ట్రపతిగారి వెంటనే తెంచిరి యిచటికి తెంచేసిన వెంటనే రాష్ట్రపతిగారిని, బాగుగా నలంకరించిన ఒక బండిపై వాదీసుల గావించి, పురముఖ్యవీధుల నుండా ఊరేగింపు నొనర్చిరి.

అనంతరము పట్టణకాంగ్రెసు సంఘ యాజమాన్యమున "పీపుల్స అసోసియేషన్" లో యేర్పాటు గావింపబడిన బహిరంగసభలో డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు ఉపన్యసించిరి. శ్రీయుత నివర్తి వెంకటసుబ్బయ్యగారు ఆ సభకు అధ్యక్షతవహించిరి. పురజనుల తరఫున పట్టణకాంగ్రెసుసంఘమువారు రు. 1116/-లను రాష్ట్రపతిగారికి సమర్పించిరి. స్వాగతపత్రములు పట్టణ కాంగ్రెసు సంఘమువారును, చేనేత కాంగ్రెసువారును, ఆర్యవైశ్యయువజనసంఘమువారు అర్పించిరి.

రాష్ట్రపతిగారు ఉపన్యసించుచూ, యీ పురప్రముఖులైయుండి ఆంధ్రరాష్ట్రమునకై కృషి గావించి కీర్తిశేషులైన శ్రీ జేకపాండ్య సుబ్బారావుగారి సేవను స్మరించిరి, రాజకీయముగా నంద్యాల పురచరిత్రమును ప్రశంసించిరి.

రాయలసీమవాసులకు సర్కారు వాసులు అన్యాయము గావించుచున్నారను ఆరోపణను డాక్టరు పట్టాభిగారు విమర్శించుచూ, ఆ ఆరోపణ నిజము గాదనిరి అందులకు కారణము వివిధ భాషాప్రాంతములతో, బ్రిటిషువారు యేర్పరచిన మద్రాసు రాష్ట్రపరిపాలన గాని యితరము గాదు. అందులకు రాష్ట్రపరిపాలన ఉద్యోగములయందు ఆంధ్రులకు ప్రాధాన్యత లేకుండుటయే యనిరి

మద్రాసు పట్టణమును ఆంధ్రరాష్ట్రములో వచ్చునట్లుగా కృషి చేయవలెనని కోరిన కొందరు నగరవాసులు చెప్పుచూ, అది తమకల్ల కాదనిరి. మద్రాసు పట్టణసమస్య యే లేనిచో గత 12 సంవత్సరముల క్రితమే మనకు ప్రత్యేక రాష్ట్రము సిద్ధించి యుండెడిది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు, పూర్వముకంటె ప్రస్తుతము నందు అనకూలతలున్నవి వివాదాస్పదముగాని ప్రాంతములతో రాష్ట్ర నిర్మాణమునకు ప్రస్తుతము మనదేశ నాయకులందరును యిక్కడి సముఖముగా నున్నారు. వివాదాస్పదముగాని ప్రాంతములతో నే ఆంధ్రరాష్ట్రమును మొదలు నిర్మించవలెనని పట్టాభి గాంధీమహాత్ములవారును సెలవిచ్చియుండిరి. వివాద విషయములను పరిష్కార సంఘమునకు వదలమని కోరి యుండిరి అటుగానిచో మన రాష్ట్రనిర్మాణ ఆలస్యమునకు మనమే కారణభూతుల మగుచున్నాము. మద్రాసును వదలి ఆంధ్రరాష్ట్రమును ఏర్పరచుటన్న, నచటి ఆంధ్ర సోదరులను యితరుల క్రిందికి వదలి వేయుటని గాదు, మద్రాసు పట్టణమును, దాని నానియుండిన ద్విభాషా ప్రాంతమును చేర్చిన అందు జనసంఖ్య దాదాపు 10 లక్షల ఆంధ్రులు, 15 లక్షల తమిళులు వుందురు వారికి ప్రత్యేక రాష్ట్రము నేర్పరచినచో యిరువురును అన్యోన్యముగా మెలగి, అభ్యుదయమునకు మార్గదర్శకులగుదురు.

మద్రాసు పట్టణమును ఉత్తర, దక్షిణ భాగములుగా చీల్చి ఆంధ్ర, తమిళుల రాష్ట్రములకు అప్పజెప్పుమను సూచనను గూర్చి డాక్టరు పట్టాభిగారు వివరించుచూ, ఆ సూచన మంచిది కాదనిరి. అది జరిగినచో అచటి ఆంధ్రసోదరులకు మేలు చేయుటకుబదులు, ఎక్కువ కీడు చేయుచుంటిమని, లెక్కలతో విశదీకరించిచెప్పిరి. ఉత్తర, దక్షిణ, మద్రాసులందును ఆంధ్రులు మైనారిటీలై అరవల మెజారిటీ క్రింద వుండునట్లు జేయుచుంటిమనిరి. గాన మద్రాసును, ఆ పరిసర ప్రాంతములను ప్రత్యేక రాష్ట్రముగా నిర్మించుటయే శ్రేయోదాయక మనిరి. గాన యీవిషయమున ఆంధ్రనాయకులు భేషజించుకొనక, నిర్వివాద ప్రాంతములతో వెంటనే రాష్ట్రమునకై ప్రయత్నించి, మద్రాసును ప్రత్యేకరాష్ట్రముగా చేయుటకు సుముఖులు కండని కోరిరి.

ఆంధ్రులుగాని, అరవలుగాని మద్రాసు లేనిచో తమకు ముఖ్యపట్టణము వుండదని విచారింప నవసరము లేదనియు. రాష్ట్ర పరిపాలనకు అనువైన స్థలమును ముఖ్యపట్టణముగా యేర్పాటు చేసుకొనవచ్చుననిరి. ఒరిస్సా రాష్ట్రము వారు మొదట కటకము ముఖ్యపట్టణంగా ఉద్దేశించి ప్రస్తుతమున దానిని భువనేశ్వరమునకు మార్చుచున్నారనియు, అది అంతయును పరిపాలనా సౌకర్యమును బట్టి వుండుననిరి.

ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్ర నిర్మాణావసరమే ప్రాముఖ్యత రాగలదు. నిర్వివాద మార్గము నంగీకరించియున్నచో 1938 సం॥ రమునందే ప్రత్యేకరాష్ట్ర మేర్పడి యిప్పటికి రాష్ట్రము స్థిరపడియుండెడిది. ప్రస్తుతమున రాష్ట్ర కాంగ్రెసు కమిటీల అభిప్రాయాలను దెలుసుకొనుచుంటిమనియు అందరును యేకాభిప్రాయమును ప్రకటించినచో ప్రత్యేకరాష్ట్రనిర్మాణమునకు సంబంధించిన వృత్తాంతము నవంబరు 16 వ తారీఖున ప్రకటింపగలవనిరి.

దేశమందు చేనేత పారిశ్రామికులే దుస్థితి గాస్త్రి తెగాలు వివరించుచూ. అందుకు కారణము దేశప్రజలు తమ లాభమును మాత్రమే దృష్టి యందుంచుకొని ప్రవర్తించుచుండుట, పాతవారి పరిస్థితిని గూర్చి యోచనను పాటించకుండుటయే ననిరి.

తరువాత దేశమున అరాజకము గెచ్చు గొనుచున్నదనుటకు డా॥ పట్టాభి కొన్ని విషయము ఖండించిరి, రష్యాయందు నిరంకుశత్వమేగాని ప్రజాస్వామ్య పరిపాలన లేదనిరి. గాంధీతత్వము ద్వారా సంఘమునను, దేశమునను, ప్రపంచమునందు సుస్థిర అభ్యుదయము, శాంతి కల్గగలదనిరి. వయోజన వోటింగు ఫలితముగా దేశమున 17 కోట్లమంది ప్రజలు వోటర్లై యున్నారనియు రానున్న ఎన్నికలందు ప్రజాభ్యుదయమునకై కృషి జేయు నిజమైన ప్రజాసేవకులనే యెన్నుకొని దేశ సుపరిపాలనకు తోడ్పడవలసినదిగా కోరుచూ, ఓటరులందు స్త్రీలు దాదాపు సగము వున్నారుగాన, సగముమంది స్త్రీ సభ్యులు రాష్ట్రమందు వచ్చు అవకాశము గలదని చెప్పుచూ తమ ఉపన్యాసమును విరమించిరి.

పట్టణ కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీయుత గద్దం సుబ్రహ్మణ్యగుప్త గారి వందనములతో సభ ముగిసెను.

డాక్టరు పట్టాభి గారి గౌరవార్థము పట్టణప్రముఖులకు శ్రీయుత కౌన్సిలర్ నాదర్ పరసింగరావుగారు ఎట్ హోం విందు గావించిరి. పలువురు ప్రముఖులు విందునకు హాజరై యుండిరి.

తిరుత్తనితాలూకా ఆంధ్రరాష్ట్రములోనిదే

వివిధగ్రామ పంచాయతీల తీర్మానాలు

తిరుత్తణి, నవంబరు 7: సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణ విషయమై ఆంధ్రులు చాలకాలముగ సాగించుచున్న ఈ ద్యమమునకు చిత్తూరుజిల్లాలోని తమిళులు గావించుచున్నతిరేక ప్రచారములను, తిరుత్తనితాలూకాను తమిళనాడులో కలిపి వేయవలయునని వాదములను, తిరుత్తనితాలూకాలోని అన్ని గ్రామాల పంచాయతి బోర్డులవారు ఖండించుచు తీర్మానములు గావించి ప్రభుత్వమువారికి పంపుచున్నారు. అట్టి తీర్మానములు గావించిన వానిలో వనదుర్గాపురం, కొకలూరు, పాండ్రవేడు, కర్లంబాకం, రామాపురం. అత్తిమాంజేరి, కొత్తపల్లం, వేలంజేరి, మురకంబట్టు, నెమ్మలి, కన్నికాపురం, కొత్తూరు, వెంకటాపురం గ్రామాల పంచాయతీ బోర్డులు ముఖ్యములై యున్నవి

చరిత్రాత్మకముగ చెన్నపట్టణము ఆంధ్రులదే ననియు, అట్టి చెన్నపట్టణము ముఖ్యపట్టణముగా సత్వరమే ఆంధ్రరాష్ట్రమును సంస్థాపింపవలయుననియు, తిరుత్తనితాలూకాలో ప్రజలు నూటికి 97 పాళ్ళు ఆంధ్రులుగా యున్నందువల్లను, వైజ్ఞానికంగా సాంస్కృతికంగా యీ తాలూకాలో ఆంధ్రులే ప్రథములై యున్నందువల్లను దానిని పూర్తిగా ఆంధ్రరాష్ట్రమునందే చేర్చవలయునని యీబోర్డులన్నియు తీర్మానించినవి. స్వ. వి.

రాష్ట్రపతి డా॥ పట్టాభి మునిసిపలు మార్కెటుకు 2-11-49 తేదీన స్థానిక స్వపరిపాలనాశాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు శంకుస్థాపన చేస్తున్నదృశ్యం.

కమ్యూనిస్టుల పై మద్రాసు ప్రభుత్వపు నేరారోపణలు

కరపత్ర ప్రచురణ

మద్రాసు, నవంబరు 7: "కమ్యూనిస్టులపై నేరారోపణలు" అను శీర్షికతో 21 పుటలుగల ఒక గ్రంథమును నేడు మద్రాసు గవర్నమెంటు ప్రకటించినది 1948 సం॥ నుండియు 17 మంది కాంగ్రెసు వారలను పోలీసు ఉద్యోగులను చంపిరనియు పోలీసువారిపై 18 పర్యాయములు కమ్యూనిస్టులు దౌర్జన్యములు చేసిరనియు, 16 పర్యాయములు లూటీలు చేయడం, ఆస్తులు దహనం చేయడం, జరిగెననియు రైలుమార్గములను రహస్యంగా ధ్వంసంచేయుటకు ప్రయత్నించిరనియు యీ గ్రంథములో వివరింపబడెను. ఈ పుస్తకము మద్రాసు అసెంబ్లీ సభ్యులకు సమర్పింపబడినది

కమ్యూనిస్టుపార్టీ మీద గవర్నమెంటువారు విధించిన ఆంక్ష, న్యాయసమ్మతమైనదేనని యీ నేరారోపణలు ఋజువు చేయుచున్నవి. కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమమును ప్రజలు దూషించుటయే గాక కొందరు కమ్యూనిస్టులు కూడా దూషించిరి

ఈ కమ్యూనిస్టులలో నిర్బంధితులైనవారు 100 మంది ఇటీవల క్షమాపణ వ్రాసియిచ్చి కమ్యూనిస్టుపార్టీతో సంబంధం వదులుకొనుట అంగీకరించిరి విద్రోహచర్యలయందు పాల్గొనమని వ్రాసియిచ్చిరి. ఈ రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో కమ్యూనిస్టులు భీభత్సమును అరాచకమును కల్పించుటకు ప్రయత్నించిరి. కాని ప్రభుత్వము తీసుకొన్న గట్టిమైన చర్యలవల్ల ప్రజలయొక్క ప్రతిఘటనవల్లను కమ్యూనిస్టులు ఆట సాగనీయలేదు.

తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ జారీ చేసిన ఒక దస్తావేజులో యీ క్రిందిరీతిగా వ్రాయబడెను. ఇండియాలో కమ్యూనిజమును అనగా దోపిడి వర్గమునకై పతకములను పొందుటకై భారతప్రధాని నెహ్రూగారు అమెరికా వెళ్ళిరి. ప్రతిదా ప్రతినిధులతో నెహ్రూ అనేక ప్రగల్భములు చెప్పుకొనుచుండును. ఆయనకు మద్దతుచేసే గొప్పగా ప్రకాంతంగా వీలైనప్పుడు తీవ్రమైన యుద్ధ ప్రకటనలు చేయును. కమ్యూనిస్టులకు వ్యతిరేకమైన చర్యలు తీసుకొనిన వారిని పగతీర్చుకొనవలెను. కార్మికప్రభుత్వమును ప్రతిష్ఠించవలెను. అని ఆ కమ్యూనిస్టుపార్టీ దస్తావేజులో వ్రాయబడెను.

సజల ప్రాణ మాన ధనములకు కమ్యూనిస్టులవల్ల అపాయము కలుగకుండా ప్రభుత్వము కట్టుదిట్టాలు చేయవలెనని ప్రజలు ముందుగా అర్థయాచన మొనర్చుచున్నారు. ఇది ప్రజాస్వామ్య సూత్రములకు కట్టుపడిన ప్రభుత్వ విధానము ఇతర రాజకీయపక్షములకు కూడా తమ అభిప్రాయ సిద్ధాంతముల ప్రచారము చేసుకొనుటకు స్వాతంత్ర్యం కలదు కాని దౌర్జన్యం, హత్య, లూటీ, దహనం, విద్రోహము మొదలగు చర్యలకు పూనుకొన్నట్టి ఏ పార్టీనైనను యీ ప్రభుత్వము సహింపజాలదు.

డా॥ పట్టాభి సేవా ప్రశంస

బందరులో 'పట్టాభి మున్సిపల్ మార్కెట్'కు చంద్రమౌళిగారి శంకుస్థాపన

బందరు, నవంబరు 8: "డా॥ పట్టాభి కీరుడు, ప్రతిభాశాలి, ధీశాలి. మన దురదృష్టమేమో గాని ఆయనవల్ల లాభము పొందలేకున్నాము. ఆయన ఎప్పుడూ యథార్థమే మాట్లాడతారు. యథార్థవాదీ లోకవిరోధి అను సామెత వారికి గూడ వర్తిస్తుంది ఏ గాంధీజీ కార్యక్రమాన్ని, సిద్ధాంతాలను అనేకులు పరిహసించారో ఆ గాంధీజీయే జయప్రదంగా దేశానికి స్వాతంత్ర్యమును తేగలిగినారు అలాగే నేడు పట్టాభిగారి ఆశయములను మనము నిరసించినా అవే నిర్విఘ్నంగా కొనసాగగలవు" అని స్థానిక స్వపరిపాలనా శాఖ మంత్రి గౌ॥ కల్లూరి చంద్రమౌళి గారు బందరులో పట్టాభి మునిసిపల్ మార్కెట్‌కు శంకుస్థాపన చేయబోతూ ఉపన్యసించారు.

బందరు పట్టణంలో స్థాపించబడనున్న యీ మునిసిపల్ మార్కెట్టుకు డా॥ పట్టాభి గారి పేరుతో నామకరణం చేయటం బహు ఉచితంగా ఉన్నదని ఆయన అన్నారు.

మునిసిపల్ కమీషనరు పి. నాగభూషణం గారు మాట్లాడుతూ రాబర్టు సన్ పేట చారిత్రకు, పూర్వపు బందరు మార్కెట్టు స్థితి వివరిస్తూ, రాబర్టుసన్ స్క్వేరులోని తటాకాన్ని పూడ్చి కొత్త కడియాల గోపురం నిర్మించటం జరుగుతుందనీ, తెలిపారు.

తరువాత కృష్ణా జిల్లా బోర్డు కార్యాలయమునకు వెళ్లి బోర్డు వారి స్వాగతమును మంత్రి గారు స్వీకరించారు.

జిల్లా బోర్డు వారు మంత్రిగారికి స్వాగతం సమర్పిస్తూ, తుఫాను వల్ల కృష్ణా జిల్లా బోర్డుకు 15 లక్షల రూ॥ నష్టం వాటిల్లినదనీ, ప్రభుత్వం వెంటనే గ్రాంటు ఇప్పించవలెననీ, యుద్ధానంతర అభివృద్ధి స్కీము క్రింద ప్రధాన ఇంజనీరు గారు సిఫార్సు చేసిన గ్రాంటు 9,62,424 రూ॥ కూడా మంజూరు చేయించ గోరామనీ, రహదారులు, వంతెనలు, ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, ఆసుపత్రులు మొదలైనవి నిర్మించుటకు ప్రభుత్వము గ్రాంటు లిప్పించవలెననీ కోరారు.

బోర్డు వారు ప్రజోపయోగకర కార్యములను ఏరీతిగా అమలు చేస్తే బాగుంటుందో మంత్రి గారు తమ సమాధానంలో సూచించారు. ఆ తరువాత తుఫాను భీభత్సం జరిగిన ప్రాంతములలో పర్యటించుటకు బయలుదేరి వెళ్లారు. (స్వ. వి.)

మార్కెటు నిర్మాణం

అప్పు యివ్వటానికి ప్రభుత్వ నిరాకరణ

మచిలీపట్నం, నవంబరు 7: గత బుధవారం నాడు మద్రాసు స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి కల్లూరి చంద్రమౌళి గారు శంకుస్థాపన జరిపిన మునిసిపల్ మార్కెటు దుకాణాల నిర్మాణానికి, 5 లక్షల 60 వేలరూపాయలను అప్పుయివ్వవలసిందిగా మునిసిపాలిటీ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకొన్నది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా దీనిని ప్రస్తుతానికి వాయిదా వెయ్యవలసిందని ప్రభుత్వం నవంబరు 3న కమీషనరుకు తెలియ జేసింది. 1950 ఆగస్టులో దరఖాస్తును తిరిగి పెట్టుకోవలసిందనీ, దానిని 1951-52 రాష్ట్ర బడ్జెటులో చేర్చటాన్ని గురించి అప్పుడు ఆలోచించటము జరుగును కూడా ప్రభుత్వం తెలియజేసింది. ప్రభుత్వ ఉత్తర్వు మునిసిపాలిటీ అధికార్లను ఆశ్చర్యపరచింది. మంత్రి శంకుస్థాపన చెయ్యటానికి, అప్పు విషయంలో ప్రభుత్వ ఆమోదం తెలియటానికి ముందే, మునిసిపాలిటీ దుకాణాల నిర్మాణానికి పి. వెంకట పతిరాజు నుండి రు 6,68,828లకు టెండరును ఆమోదించింది.

ఆంధ్రమహాసభ కార్యవర్గ తీర్మానం

చెన్నపట్టణ విషయమై వైఖరి ఎప్పుడూ ఒకటే

ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రిగారు ఈ క్రింది ప్రకటన పంపుచున్నారు:—

ఆంధ్రపత్రిక అక్టోబరు 30 తేదీ సంపాదకీయములో "ఆంధ్రమహాసభ కార్యవర్గ తీర్మానము" అనే శీర్షిక క్రింద వ్రాయుచు ఈ పేరాలో యీ క్రింది విధముగా వ్రాసిరి. "థార్ కమిటీ విచారణవరకు నగరమును గాని దాని ఉత్తర దక్షిణ భాగములను గాని విభజింపరాదని ఆంధ్రమహాసభ తీర్మానములు కోరుచుండెను. అది మహాసభ కనీస కోర్కెగనుండెను. థార్ కమిషను విచారణనాటికి పరిస్థితుల మార్పుతో వైఖరికూడా మార్పు చెందెను" ఆంధ్ర మహాసభ వైఖరిలో మార్పు లేదు. ఆంధ్ర మహాసభ థార్ కమిషను పంపిన ప్రశ్నావళికి జవాబిస్తూ ఈ క్రింది విధముగా తన అభిప్రాయము తెలియపరచినది. 16 వ ప్రశ్నకు జవాబులో ఈ క్రింది విధముగా వ్రాసిరి.

"ఆంధ్రరాష్ట్ర ప్రయోజనమునకు మద్రాసు నగరమే రాజధానిగా వుండవలెను, కాని ఏ కారణం చేతనైనా దానిని ప్రత్యేక రాష్ట్రంగా నిర్ణయించే యెడల, ఆంధ్ర రాజధాని కృష్ణానది దక్షిణతీరాన, విజయవాడ సమీపంలో ఉండవలసి యుండును. విజయవాడతో గుంటూరు కోస్తా-రోడ్డు వెంట నిర్మించుట ద్వారా దానిని కలుపవలెను. దీనివలన నూతన రాజధాని దక్షిణపు గుంటూరువరకూ అతి కాలంలో విస్తరిల్లుట కవకాశమున్నదని మా విశ్వాసము. పైగా, అది ఆంధ్రదేశమునకు సరిగా మధ్య ప్రదేశమున ఆటు రాయలసీమ వారికి, ఉత్తర సర్కారు బరంపురంవారికి, పడమటి నెల్లూరు వారికి కూడా అందుబాటులో వుండగలదు.

20 వ ప్రశ్నకు జవాబుగా ఈ క్రింది సమాధానము వ్రాసిరి.

"మద్రాసు నగరమును ఆంధ్రరాష్ట్రములో చేర్చవలెను. ఏ కారణం చేతనైనా మద్రాసు నగరమును ఆంధ్రరాష్ట్రములో చేర్చ వీలులేకపోయినచో, దానిని పరిసరమునగల చెంగల్పట్టుజిల్లా ప్రాంతములతో సహా ప్రత్యేక చీఫ్ కమిషనరు గవర్నరు రాష్ట్రంగా చేయవలెను.

పై సమాధానములు ఆంధ్రమహాసభ కార్యవర్గం 6-8-48 వ తేదీన మద్రాసులో సమావేశమై శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులు, శ్రీ బులుసు సాంబమూర్తి, శ్రీ కళా వెంకట్రావు (అప్పటి మద్రాసు రెవెన్యూ శాఖామంత్రి గార్లను ప్రత్యేక ఆహ్వానము పై కార్యవర్గసభకు రప్పించి వారి సమక్షములో వారి సలహాపై థార్ కమిషనువారికి సమాధానముల క్రింద పై విధముగా తెలియజేసినది. అప్పుడే ఈ సమాధానములతో ఒక నివేదికను పంపుటకు తీర్మానించినది. ఆ నివేదికను తయారు చేయుటకు ఈ క్రిందివారితో కూడిన ఉపసంఘమును కార్యవర్గము ఏర్పాటు చేసినది ఆ ఉపసంఘ సభ్యులలో శ్రీ కాశీశ్వరరావు పంతులుగారు కూడా ఒకరు. నాటి నేటికి ఆంధ్రమహాసభాభిప్రాయములలో మార్పులులేవు. ఆంధ్రమహాసభ చరిత్రాత్మక సంబంధములను బట్టి యిప్పటికిని మద్రాసు ఆంధ్రనగరమని గుర్తించినను, సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు అచరణయోగ్యమగు విధానము క్రింద మద్రాసు వినా వివాద రహితమైన మిగత జిల్లాలతో సత్వర ఆంధ్రరాష్ట్రము నిర్మాణ చేయమని కాంగ్రెసు అధినేతలను, భారతప్రభుత్వమును కోరుచున్నది. మద్రాసు విషయములో ప్రత్యేకరాష్ట్రముగ ఏర్పాటు చేయుమని కూడా [illegible] రినది. థార్ కమిషను [illegible] అరవలకు, ఆంధ్రులకు [illegible] లేదు. మద్రాసు [illegible] ప్రత్యేక [illegible] దవలచుకొను [illegible] దగిన విషయ [illegible] మద్రాసు పూ [illegible] నిర్ధారణయు [illegible] సభ మద్రాసు [illegible] చేయు [illegible] టియే.

అమలాపురం సమీపంలో 38 మరణాలు:

మల్కిపురం హైస్కూలు లెబొరేటరీ నాశనం

తూర్పుగోదావరి జిల్లాలో ఉప్పెన ఉపద్రవం

రాజమహేంద్రవరం: గాలివానవల్ల ఇక్కడ ఎన్నో మహావృక్షాలు [illegible] నేలకూలిపోయినవి. అనేక ఇండ్లు గోడలు దెబ్బతిన్నవి. కొన్ని పాకలు కూలిపోయి పశువులు [illegible] చనిపోయినట్లు తెలియుచున్నది. [illegible] ప్రదేశాలలో [illegible] నీటిమయమైపోయినవి. మొదట [illegible] నగరమంతా చీకటిమయమైనది. [illegible] ప్రజలు భయభ్రాంతులై వణికిపోయిరి. [illegible] అనేక గోడలు కూలిపోయినవి. [illegible] ప్రజలు బయటికి వచ్చుటకే భయపడిరి. గాలి [illegible] ఇంకా [illegible] నిర్ణయించలేదు. స్వ. వి.

తూ. గో. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పెండ్యాల సత్యంగారిట్లు వ్రాసిరి: 27, 28 తేదీలలో తుపాను మూలంగా జిల్లాకైన [illegible] నష్టములు లిఖిత పూర్వకంగా వివరములతో 13 వ తేదీలోగా మా కార్యాలయమునకు చేరులాగున పంపవలెనని తాలూకా, ఫిర్కా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులను కోరుచున్నాము. ఆ రోజున జి. కై. కాం. కార్యవర్గసమావేశం జరిపి ప్రభుత్వమును అవసరమగు సహాయం కోరుటకు తీర్మానములు చేయబడును.

అమలాపురం సమీపంలో 38 మంది మరణం

అమలాపురం: రివిన్యూ డివిజనలు ఆఫీసరు తాలూకా తుపాను బాధిత సహాయ సంఘ [illegible] అమలాపురం తాలూకా గ్రామములు పర్యటించి తుపాను బాధితుల సహాయార్థమై [illegible] ఉప్పలగుప్తం మొదలగు ఫిర్కాలలో గ్రామకమిటీలను [illegible] కొంత విరాళములు సేకరించి ఆ గ్రామ కమిటీలకు యిచ్చిరి.

ఇప్పటివరకు తాలూకాలో సముద్ర తీర ప్రాంతమంత సుమారు 12 మై. ఉప్పు నీటి కెరటము దెబ్బవల్ల అనేక ఇండ్లు కూలిపోయినవి. సుమారు 30 వేల ఎకరముల వరిపంట సర్వనాశన మయినది. రమారమి 3000 పశువులు చనిపోయి మార్గములన్నియు కళేబరాలతో యున్నవి. పొలములందున్న కాపురమున్న హరిజనుల పల్లె వారి చేటలన్నియు సముద్ర కెరటములతో కొట్టుకపోవుటచే నిలువ నీడలేక [illegible] లాడుచున్నారు.

కరవదిపుప్ప [illegible] గ్రామములలో తుపానుచే 38 గురు చనిపోయిరి. [illegible]

బెండమూర్లంకలో బీభత్సం

బెండమూర్లంక, ఇక్కడ అక్టోబరు 26 ఉదయం 7 గంటలనుండి వర్షము ప్రారంభమై ఆ పగలు రాత్రి కర్షించి 27 ఉదయం 6 గంటలనుండి గాలివీచుట ప్రారంభించింది. అది అంతకంతకు హెచ్చుచూ ఆరాత్రి బ్రహ్మాండమైనగాలి వీచినది. తూర్పు భాగమునుండి వీచుచున్న గాలి రాత్రి సుమారు 12 గంటలకు దక్షిణము నుండి వీచ నారంభించింది. ఈ మార్పు వలన సముద్రము పొంగి పెద్దపెద్ద కెరటములతో బెండమూర్లంక, వాడలరేవు, కొమరగిరిపట్నం మొదలగు [illegible] గ్రామముల వరిచేలు సుమారు [illegible] వేల ఎకరములు ఉప్పునీటిచే ముంపైపోయినవి. [illegible] నష్టము కొన్ని లక్షల రూపాయలుండును. తోటలు, పెంకుటిండ్లు, అనేకము నేలకూలినవి. చాల భాగము కొట్టుకపోయినవి. [illegible] ప్రజలకు [illegible] నీడలేక అల్లాడుచున్నారు. పశువులు చాల చచ్చిపోయినవి. వాడలరేవు, బెండమూర్లంక, కొమరగిరిపట్నం ఏటిమొగ, [illegible] పాలెం, రామేశ్వరం యిటుకలపుంట గ్రామములప్రజలకు నిలువ నీడలేదు. [illegible] గోదావరిలో [illegible]

[illegible] 8000/- లకు పైగా వుంటుందంటున్నారు. చింతలమోరిలో దొడ్డా వెంకటపతి గారి దూడలసాల కూలి [illegible] 6 గేదెలు 8 దోడ్లు వెంటనే చచ్చిపోయాయనీ, మోరిలో [illegible] పెద్ద దూలంపడి చచ్చిపోయాయిందనీ తెలిసింది. అంతర్వేది ప్రాంతాలలో సముద్రం పొంగివచ్చింది. ఆ గ్రామపశువులు [illegible] చచ్చిపోయాయంటున్నారు. పరిసర గ్రామాల పశువుల కళేబరాలు [illegible] కొట్టుకొని సముద్రానికి పోతున్నాయి. అంతర్వేది [illegible] కొండి [illegible] గొల్లవాళ్ల గొర్రెలమందలు రెండు (వాటి సంఖ్య 300), కొట్టుకొనిపోయి యిప్పటికీ [illegible] తెలియలేదు. అంతర్వేది లక్ష్మీనృసింహస్వామి వారి రథం విరిగి పడిపోయింది. [illegible] పంటలు [illegible]

ఈప్పుగాలివల్ల [illegible] పని [illegible] ప్రకృతికి వికృత రూపం వచ్చింది. [illegible]

హైస్కూలు లెబొరేటరీ సర్వనాశనం

రాజోలు తాలూకాలో నష్టం

అనకాపల్లి పై జలశక్తుల ఆగ్రహావేశం

[illegible] వారు బాధితుల సహాయార్థం 2 వేల రూపాయలు మంజూరు చేశారు. ప్రజలు తలదాచుకొన్న చోట్లకు వండిన అన్నం, పదార్థాలు బండ్లలో వేసి చేరవేశారు. పరిసర ప్రదేశాలకు లారీలలో కూడా పంపారు. [illegible] కొండ సుబ్బరాజు, డి. భోగలింగం, [illegible] ప్రభృతులతో సహాయసంఘం ఏర్పాటయింది.

అయినవిల్లి పోలవరం: తుపానువల్ల ఇక్కడ ప్రజలు, దూడలు, నిలువనీడలేక, తినటానికిలేక అల్లాడిపోవుచున్నారు. [illegible] గింజలు 100 కి 10 వంతు మాత్రము మిగిలినవి [illegible] కొబ్బరితోటలు, అరటితోటలకు వచ్చిన నష్టము అపారము. [illegible] చాలానష్టము పొందినవి. [illegible] పశువులు దుర్మరణము చెందినవి.

కొంగూరు: తుపానువల్ల ఇక్కడ 172 [illegible] పూర్తిగా లేచిపోయినవి. 89 చేసు పూర్తిగా పడిపోయినవి. [illegible]

అనపర్తిఫిర్కాలో నష్టం

తాజేళ్లిగూడెంలో తుపాను దెబ్బతిన్న [illegible] పూరిల్లు, పాకగోలెం పూర్తిగా ఎగిరిపోయింది. [illegible]

తూ. గో. జి. కలెక్టర్ వివేదిక

తుపాను బాధిత ప్రాంతాలలో నాయకుల పర్యటన

నిన్న మధ్యాహ్నము రంగా గారు [illegible] వెంకట్రామ్, గంగాగజ్జల [illegible] రంగాపురం, [illegible] మొదలయిన గ్రామములు [illegible] చూచిరి. సాయంకాలమునకు [illegible] అమలాపురం వచ్చి రంగాగారు రాజమండ్రి బయలుదేరి వెళ్ళిరి. వెంకట్రామ్‌గారు [illegible] తాలూకా పర్యటనకై వెళ్ళిరి.

నిన్న సాయంకాలము అమలాపురం బోర్డు హైస్కూలులో మునిసిపల్ [illegible] వెంకట్రామ్‌గారికి స్వాగతపత్రము సమర్పించిరి.

సి. కె. విజయరాఘవన్ పర్యటన

తాజేళ్లిగూడెం, నవంబరు 8: సి. కె. విజయరాఘవన్ నేడిక్కడకు వచ్చిరి. తూ. గో. జిల్లా కలెక్టరు షేక్ అహమ్మద్ [illegible] వచ్చిరి. జిల్లా అధికారులతో [illegible] చర్చించి, వారు, ఇటీవల తుపాను దెబ్బతిన్న పంట భూములను పరిశీలించిరి. ఇక్కడనుంచి కమీషనర్ భీమవరం వెళ్లిరి.

దరువూరి వీరయ్యగారి విజ్ఞప్తి

సఖినేటిపల్లి, నవంబరు 8: ఇటీవల తెలుగు దేశాన్ని పీడించిన పెను తుపానువల్ల నష్టపడిన వారికి సహాయ నిధు[illegible] పండిట్ నెహ్రూ, సర్దార్ పటేలు, బాబూ రాజేంద్ర ప్రసాద్ మొదలగు కాంగ్రెసు [illegible] నిధి ఏర్పాటు [illegible] వెంటనే కోట్లు [illegible] ఇప్పిస్తారని [illegible] ప్రభుత్వమునకు [illegible] కేంద్ర ప్రభుత్వం ప్రజల సహాయంకోసం పూనుకోవలెనని ప్రార్థించుచూ దరువూరి వీరయ్యగారు వ్రాసిరి.

తుపానులో గాయపడ్డ యువకుని మరణం

రాజమహేంద్రవరం, నవంబరు 8: తుపాను సందర్భంలో గత నెల 27 వ తేదీ రాత్రి యిద్యుత్ కోసమున్న [illegible] ఒక యింటి మూలం విరిగి యింటిలో నిద్రిస్తున్న గుర్రము వెంకటేశ్వర్లు అను 18 సం. ల యువకునిపై పడగా అతనికి బలమైన గాయములు తగిలినవి. వెంటనే అతని ఆస్పత్రిలో చేర్చిరి కాని ఊపిరి తిత్తులకు పెద్ద దెబ్బ తగులుట వలన నిన్న అతను మరణించెను.

కాంగ్రెసు పక్ష నాయకుని ఎన్నిక

కార్యవర్గ తీర్మానము చర్చించుటకు పార్టీ సమావేశం

మదరాసు, నవంబరు 8: కాంగ్రెసు కార్యవర్గ తీర్మానము ననుసరించి శాసన సభా కాంగ్రెసు పక్ష కార్యవర్గము పార్టీ నాయకుని ఎన్నిక గురించి చేసిన తీర్మానము చర్చించుటకు నవంబరు 19 తేదీ సాయంత్రము 5-15 లకు పార్టీ కార్యాలయములో శాసన సభా కాంగ్రెసు పక్ష ప్రత్యేక సమావేశము జరుగునని తెలియుచున్నది.

ఆ సింగిల్ ట్రాన్స్ఫరబుల్ ఓటు పద్ధతిగను ఒకే సారి నాయకుని ఎన్నుకొనవలెనని కాంగ్రెసు కార్యవర్గము తీర్మానించియున్నది.

గంటల పంచాంగం

విరోధి సం॥ కార్తీక బ॥ చవితి 1949 సం॥ నవం॥ 10 గురువారం చవితి ప 9-24 ఆర్ద్ర ర 12-3 వర్జ్యం ఉ 7-32 ల 9-14 వ.

బ॥ పంచమి నవం॥ 11 శుక్రవారం పంచమి ప 10-3 పున రా12-58 వర్జ్యం ప 12-31 ల 2-10 వ.

ఆంధ్రపత్రిక

విరోధి సం॥ కార్తీక బ॥ చవితి గురువారం

నూతులకు 'సబ్సిడీ'

"ప్రభుత్వమువారు తమ విధులను సంపూర్ణముగ గుర్తెరిగియుండిరి. ప్రజలును అట్లే తమ విధులను గుర్తించి పన్నుల రూపమున విరివిగ విరాళముల నివ్వవలెనని ప్రభుత్వ వారాశించుచున్నారు." రాష్ట్ర రెవిన్యూ మంత్రి ఒక ప్రశ్నకు సమాధానముగ మొన్నటి దినము అసెంబ్లీ సమావేశములో చేసిన ఈ ప్రకటన రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయముగా, రాష్ట్ర ఆర్థిక మంత్రి అవలంబించి చెప్పిన పన్నుల విధాన సమర్థనగా వ్యక్తమును చేసినా, ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు నిరాశాజనకముగను, ఆందోళనకరముగను ఉండునని భావింపవలయును. చిన్న రాష్ట్ర ప్రభుత్వము యథార్థముగ తన విధులను గుర్తెరిగి వ్యవహరించుచున్నదనుటకు ఇంకను నిదర్శనములు కావలసియున్నది. కోస్తాజిల్లాలను రుద్రభూమిగ చేసిన తుపాను ఫలితములను ప్రభుత్వమువారు గ్రహించినట్లు కన్పింపదు. అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు ఈనెల 6 వ తేదీన విజయవాడనుండి చేసిన ప్రకటనలో "పై అధికారులు తుపానువలన ఈ కోస్తాజిల్లాలకు సంభవించిన విపరీత నష్టమును గ్రహించినట్లు కన్పింపదు." అని వెల్లడించిన అభిప్రాయములు సరికావని ఈనాటివరకు మంత్రులలో ఏ ఒక్కరు ప్రకటింపజాలకపోయిరి. అసలు పరిస్థితులను అవగాహన చేసుకొనజాలని ప్రభుత్వము తన విధుల నెట్లు 'గుర్తెరిగి'నో రెవిన్యూ మంత్రిగారే వివరింపవలసియున్నది. కీ ఇట్టి సందర్భములో యథార్థస్థితి తెలుసుకొనకుండుట ప్రభుత్వ విధులలో ఒకటై యుండజాలదు.

నూతులకిచ్చు సబ్సిడీపై ఆనాడు జరిగిన ప్రశ్నోత్తరములలో సీతారామరెడ్డిగారు ఇట్టి విపరీత ప్రకటన చేయుటకు అవకాశమే లేదు. చెట్టినాడు రాజా ముత్తయ్య చెట్టియార్ గారడిగిన "నూతుల నిర్మాణమునకు సబ్సిడీల నిచ్చి రైతులు అధికాహారోత్పత్తి చేయగలుగుటకు సహాయము చేయుట ప్రభుత్వ విధి గాదా?" యను ప్రశ్నకు రె. మా మంత్రిగారివ్వవలసిన, ఇవ్వదగిన సమాధానము అది గాదు. మీ రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఈ నెల 5 వ తేదీన చేసిన శేకుయోపన్యాసమును చదివియున్న, కేంద్ర ప్రభుత్వ పన్నువిధానమును ఖండన చేసుకొని యుండ శ్రీ సీతారామరెడ్డిగారు ప్రజలవిధుల నావిధముగ పేర్కొనియుండరు. "రాష్ట్ర ప్రభుత్వ నరుమా మునకు అమ్మకపుపట్టు అయిన వాణిజ్య పన్నులవలన, అందును ముఖ్యముగ విక్రయపు పన్నువలన 1945-46 సంవత్సరములో 6 కోట్లు మాత్రమె వచ్చియుండగ, 1948-49 సంవత్సరములో 13.03 కోట్ల రూపాయిలు వచ్చినవి" అని శ్రీ గోపాలరెడ్డిగారు ప్రకటించియుండిరి. ప్రజలు విరివిగ పన్నులు చెల్లించుటవలననె ఈ పన్నువలన వచ్చిన ఆదాయము రెట్టింపయినదని శ్రీ సీతారామరెడ్డిగారు అయినను అంగీకరింపవలసియుండును.

భారత దేశమున ప్రజలఆదాయ ప్రమాణమునకు చెల్లించు పన్నుల ప్రమాణమునకు హెచ్చు వ్యత్యాసమున్నట్లు, ఇతర దేశములలో కంటె మన దేశములో ఈ ప్రమాణము ఎక్కువగ నున్నట్లు కేంద్ర అధికారులు సైతము అంగీకరించియుండిరి. పరిశ్రమల మంత్రిగను ండి ప్రభుత్వధనమును "పరిశ్రమల వృద్ధికి" పంచినట్లు ప్రజలు తమ ఆస్తులను సైతము ప్రభుత్వమునకు పంచవలెనని శ్రీ సీతారామరెడ్డిగారి అభిప్రాయమై యుండవచ్చును ఆ అభిప్రాయము సరియైనది గాదని వారు త్వరలోనే గ్రహింపగలుగుదురు.

అసలు మంగళవారమునాడు "పన్నులపై" ఇంత తర్జనభర్జన జరు వలసినయవసరము లేదు. ఇందువలన అసలు ప్రశ్నవిషయము అప్రధానమై ప్రభుత్వ వైఖరి స్పష్టము కాకుండపోయెను. నూతులు త్రవ్వు కార్యక్రమము సస్యాభివృద్ధి పథకమునకు సంబంధించినదె యని అంగీకరించిన. ఆ కార్యక్రమము విఫలము అయినదని అంగీకరింపకున్న, రాష్ట్ర ప్రభుత్వము ఆ కార్యక్రమమును కొనసాగించుటకె మార్గముల వచ్చేపింపవలసియుండును. అట్టి అన్వేషణలో రెవిన్యూ మంత్రిగారికి "పన్నులు" గోచరించియుండవచ్చును. అది ఎంతవరకు అనుసరణీయము అను విషయమును వీరు ఆలోచించినట్లే కన్పడదు. పన్నులనుగుయమై రెవిన్యూ మంత్రిగారి యభిప్రాయ మెట్లున్నను నూతులకిచ్చు 'సబ్సిడీ'ని నిలుపు చేయుటను సభ్యులు హర్షింపలేదని స్పష్టమైనది. రాష్ట్ర ప్రభుత్వము ఈ అనుచిత నిర్ణయమును పునరాలోచించి, ప్రస్తుతావసరములకు, భవిష్య దభివృద్ధికి తగినట్టి నిర్ణయమును చేయవలసియుండును.

సుప్రసిద్ధ బ్రిటిషు చిత్రకారుడు ప్రొ॥ కె. ఇసాక్సు గీసిన గాంధీజీ చిత్రపటం. చిత్రకారుడు ఈ రచనను భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూకు బహూకరించదలచినట్లు ప్రకటించారు.

లడక్ కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉండాలి

(1 వ పేజీ తరువాయి)

పరిపాలన కింద వుంచాలని మేమంతా అభిలషించుచున్నాం. లడక్ కాశ్మీర్ ల మధ్య మతగరంగాని, సాంస్కృతికంగాని ఏ సంబంధం లేదు. కాశ్మీర్ ప్రజలకూ లడక్ ప్రజలకూ యే విధమైన సంబంధమూ లేదు. పుట్టుకవల్ల గాని, మత విషయికంగా గాని, సంస్కృతిలో గాని వారికీ మాకీ మధ్య యేవిధమైన సంబంధమూ లేదు.

'మహారాజా గులాబ్ సింగ్ సేనాపతి జోరావర్ సింగ్ మా దేశంమీద దండయాత్రచేసి, జమ్మూ సంస్థానంలో కలిపాడు. అనంతరం మొత్తం కాశ్మీర్ ప్రభుత్వంక్రిందికి వచ్చింది. ఈ కారణంచేత లడక్ మీద పరాయి ప్రభుత్వం రాజ్యంచేయటం లడక్ ప్రజలు అంగీకరించరు. విదేశప్రభుత్వం కావటంచేతనే కాశ్మీర్ ప్రభుత్వం లడక్ బౌద్ధులపట్ల ఎన్నడూ, ఎట్టి సానుభూతినీ చూపలేకపోయారు. ఈ విషయాలన్నీ దృష్టిలో వుంచుకుని, మేము భరతకేంద్ర ప్రభుత్వం క్రిందికిచ్చే పాలకాన్ని కలిగించటానికి మీరంతా సాయపడాలని లడక్ లోని బౌద్ధ విహారాలన్నిటి తరఫునా మీకు విజ్ఞప్తిచేస్తున్నాను' అన్నారు.

ఆభరణాల అపహరణ
డేల్వాయ్ వితండవాదం

బొంబాయి, నవంబర్ 9: కాశ్మీర్ నుంచి నగలపెట్టెలను తరలించటాన్ని గురించి కాశ్మీర్ కమిషన్ సైనిక సలహాదారు మారిస్ డేల్వాయ్ ఈ వేళ ఈ క్రింది విధంగా దాన్ని ప్రకటించారు:

'నామీద కాశ్మీర్ ప్రభుత్వం చేసిన అభియోగాలు సరియైనవి కావు. కాశ్మీర్ ప్రభుత్వం ఆరోపించిన దాని బేరసారాలను నేను గుర్తింపు రాగం చేయలేదు. ఆ నగలపెట్టెలను తీసుకొని వెళ్లటం తప్పు కాదు.

'బేగం ఎఫెండీ సంబంధీకులు తరఫున కాశ్మీర్ ప్రభుత్వం ప్రకటించినా, బేగం ఎఫెండీ మీద అలాంటి అభియోగము చేయలేదు. ఆమెకు అఫ్ఘన్ పౌరసత్వం వుంది. ఆమె నగలను జప్తు చేసుకోవటం గాని, కొందరికి ఆస్తిగా ప్రకటించటంగాని ఎన్నడూ జరగలేదు.

'కాశ్మీర్ ప్రభుత్వం నామీద ఇలాంటి అభియోగం తేవటంలో న్యాయంగా ప్రవర్తించలేదు. నేను కాశ్మీర్ నుంచి తీసుకొచ్చిందల్లా బేగం ఎఫెండీకి చెందిన కొన్ని దుస్తులేగాని నగలు కానే కావు. ఇందుకు సాక్ష్యం తగిన పత్రమూలమైన గుర్తులున్నాయి.

'రాయబారిగా నాకిచ్చిన సౌకర్యాలను నేనేమీ దుర్వినియోగం చేయలేదు. కాశ్మీరు తగాయిదాలో నేనేమీ పాక్షికంగా ప్రవర్తించలేదు. పాకిస్తాన్ వారికి

పాకిస్తాన్ ప్రధాని మాస్కో ప్రయాణం
అధికారుల ప్రకటన

కరాచీ, నవంబరు 8. పాకిస్తాన్ ప్రధాని లియాఖత్ ఆలీఖాన్ మాస్కో ప్రయాణాన్ని కేవలం కాలం రాగా నాయి వాయిదా వేసుకున్నారని జరుగుతున్న ప్రచారం అసత్యమని ఇక్కడ పాకిస్తాన్ అధికారవర్గాలవారు అన్నారు. లియాఖత్ ప్రయాణానికి యిదమిద్ధంగా తేదీ యేమీ నిర్ణయింపబడలేదు కాని ఆయన యీ నెలలో గాని వచ్చే నెలగాని మాస్కోకు ప్రయాణమై వెళ్ల వచ్చునని, ప్రధానికి సన్నిహితుడైన ఒకరిద్వారా తెలియవచ్చింది.

ఎకడమిక్ కౌన్సిల్ కు ఎన్నిక

వాల్తేరు, నవంబరు 8: కృష్ణాజిల్లా, నడిపూడిపాలెం హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ వెంపటి పురుషోత్తం (ఎమ్. ఎ. ఎల్. టి.) గారు ఎకడమిక్ సభ్యులుగా గత నెల 29వ తేదీ సెనేట్ ప్రత్యేక సమావేశంలో ఎన్నుకోబడ్డారు.

ఆహార స్వయం సమృద్ధి: భారత రైతుల బాధ్యత
ప్రధానోద్యోగి ఆర్. కె. పాటిల్ వివరణ

కలకత్తా, నవంబరు 8: జాతీయ ఆర్థికాంగంలో సుమారు ఒక భాగమే అనేభావం రైతుల్లో కల్గేవిధంగా వారికి ఉద్దీప్తి కలిగించాలని నేడు భారత ప్రభుత్వ ఆహారశాఖ ప్రధానోద్యోగి శ్రీ ఆర్. కె. పాటిల్ అన్నారు.

కలకత్తాలో పత్రికా సంపాదకుల సభలో నేడు శ్రీ పాటిల్ మాట్లాడారు, "జరిగిన కొన్ని సంవత్సరాలనుంచి ప్రభుత్వం అధికాహారోత్పత్తి ఉద్యమాన్ని చేబట్టింది. కాని అందు చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏమీ కలగలేదు. గ్రామాలకు మంచి అవకాశాలు కల్పించి, పంటకు, మంచి ధర ఇచ్చినాగూడా ఈ విషయంలో వారు ఒక్క అడుగుకూడా ముందుకు వెయ్యలేదు. దేశంలో వ్యవసాయాన్ని పెంపొందించడానికి తగిన ప్రోద్బలం ముక్కా, ఆ ప్రోద్బలానికి వెనుక ప్రభుత్వపు అండ వున్నా, ఇప్పటికి దేశం ఆశించినట్లు అభివృద్ధిలోకి రాలేకపోయింది," అన్నారు.

"కాగా ఇప్పుడు ఈ పరిస్థితిని మనం బాగుచేసుకోవలసివుంది. ఒక కాలప్రమాణంలో ప్రభుత్వం తగిన ఫలితాన్ని పొందాలని ఇప్పుడు ఆశిస్తున్నది. ఇదివరకు దానికి వారు బహుముఖాలుగా పోతూ, బహువిధ ప్రయత్నాల్లో నిమగ్నులై వుండేవున్న కారణం, ఏదైవునా సమగ్రమైన అభివృద్ధి లేకపోవడం, అన్నివైపులా కొద్దో గొప్పో అభివృద్ధి కనపడుతూ వుండటం, జరుగుతూ వచ్చింది. కాని, ఈ పద్ధతి ప్రజలను అంతగా ఆకర్షించలేకపోయింది.

అధికాహారోత్పత్తి విషయంలో ప్రభుత్వం ఒక ఖచ్చితమైన నిర్ణయానికి ఇప్పుడు వచ్చింది. ఒక గడువులో విదేశాలనుంచి దిగుమతి అవుతున్న ఆహారధాన్యాలను నేకవిధంగానూ సాయపడటంలేదు చాలకుండా చేయాలి అన్నారు.

మనం తెప్పించుకోవటం మానాలి. అందువల్ల జాతి యొక్క సర్వశక్తులను వినియోగించి దేశంలో పంటను అభివృద్ధిలోకి తీసుకురావాలి అని ప్రభుత్వం కృతనిశ్చయమైంది.

ఈ దిగుమతులవల్ల మన జాతీయ వృద్ధి చాలా దెబ్బతింటున్నదని మనం గట్టిగా నమ్ముతూవున్న పక్షంలో వాటిని మనం పూర్తిగా పరిహరించాలి. వాటిని ఆపకపోతే దేశం అభివృద్ధి పొందుతుందన్న మాట అబద్ధం.

పౌష్టిక ఆహారవిషయానికి సంబంధించినంతవరకు పాలక యంత్రాంగాన్నికూడా మేము సొమ్మసాంతం చేయబోతున్నాం. ఇంగ్లీషువాళ్ళు ఉన్నప్పుడు ఉన్నపద్ధతి కాపాడడానికే తాపత్రయపడ్డారుగాని, దాన్ని బాగుచేద్దామన్న ఉద్దేశం వారికెప్పుడూ లేదు. అందువల్ల ఇప్పుడు ఈ యంత్రాంగాన్నంతటిని పునర్వ్యవస్థ చేయ కలసివస్తున్నది. ఇప్పుడు ఈ పాలక యంత్రాంగాన్ని ప్రజావసరాలకు తగినదానిగా దిద్దుకోవడంలో మేము చేయగలిగింతా చేస్తాము.

ఇప్పటి వారట్లా చేయడపడలేదని నేను అంటే అది యథార్థానికి చాలా దూరమైన విషయం అవుతుంది. నిజానికి వారిప్పుడు ప్రజాసేవకులుగా నటిస్తున్నారు. అధికారం చెలాయించాలనే బుద్ధి వారిలోంచిపోయి ప్రజలు సేవ చెయ్యాలనే భావం వారిలో కల్గుతున్నది.

ఇప్పుడు ప్రత్యేకంగా ఆపని నిర్వహించడానికి ఒక కొత్తయంత్రాంగం ఏర్పాటు జరుగుతున్నాయి అని చాలావరకు పూర్తి అయినాయి. ప్రతి కార్యాలయానికి, ప్రతి ఉద్యోగికి ఒక బాధ్యత, ఒక పని నిర్దేశమైంది. దానిని వారు నిర్వహించగలందులకు తగిన వసతులుకూడా కల్పించాము.

వచ్చే రెండేళ్ళలో రైతు మహా ఘనకార్యాలు సాధించవలసి వుంటుందని ప్రభుత్వం భావిస్తున్నది. వ్యవసాయంలో క్రొత్తపద్ధతుల ప్రవేశపెట్టాలి. కొన్ని అలవాట్లను పూర్తిగా మార్చుకోవాలని ప్రభుత్వం కోరుతున్నది. ఒకవిధమైన అలవాటుకు అలవాటుపడితే, దాన్నుంచి బయట మార్చాలన్నా చాలాకాలం పడుతుంది. కాని, దాన్ని ప్రారంభించితీరాలి. భారతదేశంగనుక పరిశ్రమగా కృషిచేసి, ఏ దేశపు ఒక్క దేశానికి సరిపోవడమేగాక, ఇతర దేశాలకు ఇవ్వడానికికూడా సరిపోతుంది.

ఇందులో పత్రికా సంపాదకుల సహాయం అత్యవసరం. వారు రైతులకు దేశావసరాలనుగూర్చి తమ పత్రికలద్వారా చెప్పాలి. రైతులకు ఏది అవసరమో ఇంకా బాగా అర్థం కావటం లేదు.

బస్తీ ప్రజలకుగూడా కొన్ని విషయాలు తెలియజెప్పాలి. వారు దుబారా ఎక్కువ చేస్తారు. దురభ్యాసం పోయేటట్లు పత్రికలవారు చూడాలి. పొదుపుగా వాడుకోవడం. అవసరమనిగూడా వీరు వారికి నచ్చచెప్పవచ్చు.

ఈ అన్నిపద్ధతులను ప్రజలు అనుసరించినట్లయితే ఇండియా 1952 నాటికల్లా స్వయంసమృద్ధమై పోతుంది. అట్లా స్వయంసమృద్ధమైతే గాని దేశం తగినంతగా పాన్ని పొందజాలదు.

కాశ్మీర్ తగాయిదానుగురించి విశేషించి ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు.

'ఐక్యరాజ్యసమితి ప్లానుకొని అనిచేస్తే ఈ తగాయిదా త్వరలోనే తేలిపోవచ్చు. కమిషన్ నివేదికను ప్రకటించే పూర్వం నేను అంతకంటే ఏమీ యెక్కువగా మాట్లాడటం కూడదు.

డేల్వాయ్ రేపు జనీవావెళ్లి అక్కడ తక్కిన కాశ్మీర్ కమిషన్ సభ్యులను కలుసుకుంటాడు.

ఫిలిప్పీన్ దీవుల ఎన్నికల సంరంభంలో 16 మంది మరణం
సాయుధ దుండగులకూ పోలీసులకూ తీవ్ర సంఘర్షణ

మనీలా, నవంబరు 8: ఫిలిప్పీన్ దీవులలో ఈ వేళ ఎన్నికల సందర్భంలో జరిగిన కొట్లాటలలో 16 మంది నిహతులైనారు. ఫిలిప్పీన్సు స్వతంత్రమైన తర్వాత అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఎగువ దిగువ శాసనసభలకు జనరలు ఎన్నికలు జరగడం ఇదే ప్రథమం. ఒకచోట ఫిలిప్పీన్ పోలీసు దళానికి సాయుధ దుండగులకు మధ్య సంఘర్షణ జరిగింది; ఉభయ పక్షాలు ఎదురుబొదురుగా నిలబడి తుపాకి కాల్పులు జరుపుతుండగా నడాన దురదృష్టవశాత్తు ఒక కుటుంబం చిక్కుకొని నిరవశేషంగా నాశనమై పోయింది; మొత్తం పసిపిల్ల బాలాది ఆ కుటుంబానికి చెందిన పదిమంది తుడిచి పెట్టుకొని పోయినారు. ఎన్నికలలో జయ పరాజయాలు చాలా తక్కువ వోట్ల తేడాతో నిర్ణయించబడునని అనుకుంటున్నారు. ముగ్గురు అభ్యర్థులు అధ్యక్ష పదవికి పోటీ చేయుచున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు ఎల్పిడో క్వైరినో. ఈయన 1948 ఏప్రిల్ 17-న మాన్యుయెల్ రాక్సాస్ మరణించినప్పుడు అధ్యక్షపదవిలోకి వచ్చాడు. రెండో అభ్యర్థి సెనేట్ సభ్యుడు జోస్ అవెలినో; కొంతకాలం ఈయన సెనేట్ అధ్యక్షుడుగాకూడా పనిచేసెను. గత మార్చి నెలలో సెనేట్ నుండి తాత్కాలికంగా బహిష్కృతుడైనాడు. మూడవఅభ్యర్థి, జపాను ఆక్రమణకాలంలో ఫిలిప్పీన్సుకు అధ్యక్షత వహించిన జోస్ లారెల్.

పోలీసులు అల్లర్లు జరుగకుండా గట్టి కట్టుదిట్టాలు చేసినప్పటికీ ఈ సంఘర్షణలను నివారించలేకపోయినారు. 1947 లో ఎగువ శాసనసభలో ఖాళీలకు జరిగిన ఎన్నికలలో 31 మంది మరణించారు. పోరనాళ్ళ అనే నివాసంలో తప్ప మనీలాలో ఎక్కడా అల్లర్లు జరగలేదు. సెనేట్ లో ఉన్న 24 సీట్లలో 8 సీట్లకు దిగువ సభలో 100 సీట్లకు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్నవి. దేశంలో 51,56,000 మంది వోటర్లువున్నారు.

ఎన్నిక లయొడ ట్రూమన్ ఆసక్తి

వాషింగ్టన్, నవంబరు 8: ఫిలిప్పీన్సు ఎన్నికల ఫలితం విషయమై అధ్యక్షుడు ట్రూమన్ గాఢంగా ఆసక్తి వహించియున్నాడని వైట్ హౌస్ ప్రతినిధి ఒకరు ఈ వేళ చెప్పెను. క్విరినోయే తిరిగి అధ్యక్షుడుగా ఎన్నిక కావాలని ట్రూమన్ వాంఛిస్తున్నాడా? అని విలేఖరులు ప్రశ్నించగా అన్యథాభావముగా ఎవరువచ్చినా అమెరికా ఫిలిప్పీన్సుయెడ సఖ్యత పాటిస్తుందని ట్రూమన్ గతమాస చెప్పినమాటను ఆ ప్రతినిధి ఉదాహరించెను.

ప్లీడర్లు, అడ్వొకేట్లుగా నమోదు
మదరాసు ప్రభుత్వ ప్రకటన

మదరాసు, నవంబరు 8: మదరాసు రాష్ట్రములో నిస్లీడర్లు ఇండియన్ బార్ కౌన్సిల్ చట్టం క్రింద హైకోర్టు అడ్వొకేట్లుగా నమోదు కావచ్చునని మదరాసు ప్రభుత్వము ప్రకటించుచున్నది.

ప్రభుత్వ ప్రకటన ఇట్లా వున్నది:- ప్రభుత్వము ప్లీడర్లు, మదరాసు హైకోర్టు అడ్వొకేట్లుగా నమోదు అవుట గురించి ప్రావిన్షియల్ బార్ ఫెడరేషన్ వారి విజ్ఞప్తిని పరిశీలించినది. ఇండియన్ స్టాంపు చట్టం క్రింద రు 625/-లు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించుటకు బదులు మదరాసు బార్ కౌన్సిల్ చట్టం క్రింద ఈ దిగువ ఉదహరించిన ఫీజు చెల్లించి హైకోర్టు అడ్వొకేట్లుగా నమోదు అవుటకు అనుమతించ వచ్చునని ఉత్తర్వు చేయబడెను.

(1) 20 సం॥ల ప్రాక్టీసుకు తక్కువ గలవారు 200/-లు.

(2) 20 సం॥ల పైబడి ప్రాక్టీసు గలవారు రు 300/-లు చెల్లించవలెను.

జమీందార్లకిచ్చే పరిహారం నగదే ఇవ్వాలి
ప్రభుత్వంచే చిత్తునియమావళి ప్రకటన

మదరాసు, నవంబరు 8: జమీందారీ రద్దుచట్టము సెక్షన్ 40 (2) క్రింద చెల్లించవలసిన పరిహారము మదరాసు ప్రభుత్వము చేసిన నియమముల ప్రకారము నగదులో చెల్లించెదరని తెలియుచున్నది.

చట్టములో కోరినట్లు ఈ నియమావళి ముసాయిదా ప్రచారము నిమిత్తం అసెంబ్లీలో ప్రతిపాదించెదరు.

నియమముల వివరము లీవిధముగా వున్నవి:

1. ఎస్టేటుకు చెల్లించవలసిన పరిహారము నగదులో చెల్లించవలెను.

2. ప్రకటన తేదీకి పూర్వము మత, విద్యా, ధర్మాదాయ వ్యవస్థలకు చెందని ఎస్టేట్ల సందర్భములో,

(1) ఆ ఎస్టేటుకు చెల్లించవలసిన ప్రాతిపదిక వార్షిక మొత్తము రు. 8 000 లకు మించనిచో పరిహారము ఏక మొత్తముగా చెల్లించవలయును.

(2) ఎస్టేటుకు ఇవ్వవలసిన ప్రాతిపదిక వార్షిక మొత్తము రు. 3 000 లకు మించి రు. 50 వేలు దాటనిచో పరిహారము మూడు సమాన వాయిదాలలోను,

(3) ప్రాతిపదిక వార్షిక మొత్తము 50 వేలకు దాటిన అయిదు సమానవాయిదాలలోను చెల్లించవలెను.

3. ఎస్టేట్లకు ఏక మొత్తముగా గాని, వాయిదాలమీద చెల్లించునప్పుడు మొదటి వాయిదాగాగాని చెల్లించవలసిన పరిహారము ఎస్టేటుకు సంబంధించిన సెటిల్ మెంటు పని పూర్తి అయిన తేదీకి 6 నెలలకు మించకుండనూ తేదా సెక్షన్ 30 లేక 34 లలో ఉదహరించిన మూడు ఫసలీ సంవత్సరములు పూర్తి అయ్యే తేదీకి ముందు వచ్చిన ఆ తేదీకి మూడునెలలు మించకుండా పరిహారము చెల్లించవలెను.

4. నియమము (3) క్రింది వాయిదాబందీని పరిహారము చెల్లించునప్పుడు మొదటి వాయిదాకాటికి చెల్లించక నిల్వయున్న మొత్తముపై ఆ తేదీనుండి రెండవ వాయిదాకాటివరకు నూటికి 3 వంతున వడ్డీ కట్టెదరు. ఆ విధముగా కూడిన వడ్డీ రెండవవాయిదా తేదీన చెల్లించగలెను. ఇట్లు రెండవవాయిదా, దరిమిలా వాయిదాలకు చెల్లించని మొత్తముపై వడ్డీ కూడును, ఆ వడ్డీ మొత్తము మూడవ వాయిదా, దరిమిలా వాయిదా తేదీన చెల్లించెదరు.

5. ఈ దిగువ నియమములక్రింద చెల్లించే ప్రతి మొత్తమూ సెక్షన్ 41 (1) క్రింద ట్రిబ్యునల్ లో డిపాజిటు చేయవలెను.

6. (1) మత సంస్థలకు, విద్యా సంస్థలకు, ధర్మాదాయములకు సెక్షన్ 38 (1) క్రింద చెల్లించవలసిన "తస్ దీక్" అలవెన్సు, ఆ సెక్షన్ (2) క్రింద ఉదహరించిన లోటును పూడ్చుటకు చెల్లించవలసిన మొత్తము గ్రామ బేరీజ్ నుండి తగ్గించి చెల్లించవలెను. అట్లు చెల్లించుటకు వీలు లేనియెడల సంస్థలకు ఆ గ్రామం వుండుచున్న తాలూకా ట్రెజరీనుండి నగదులో చెల్లించవలెను.

(2) సబ్ రూలు (1) లో ఉదహరించిన చెల్లుబడులు చట్టములోని సెక్షన్ 54 (2) లో చెప్పినప్రకారము ఫసలీలుగా వాయిదాలుగా పద్దుబాట్లు, సర్దుబాట్లు చేయవచ్చును.

7. ఈ నియమములు 1949 ఏప్రిల్ 19 న అమలులోనికి వచ్చినట్లుఎంచబడును.

అట్లీతో నెహ్రూ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ అధిపతి లార్డ్ మెగోవన్ కూడా తరవాత పండిత నెహ్రూను కలుసుకున్నాడు. ఈ ఇద్దరు వచ్చినప్పుడుకూడా భారత హైకమీషనర్ కృష్ణమీనన్ పండిత నెహ్రూ దగ్గర ఉన్నాడు.

నేటి సాయంత్రం ఇండియా హౌస్ లో జరిగిన విందులో పండిత నెహ్రూ బ్రిటిష్ మంత్రివర్గానికి, విదేశ రాయబారులకూ ఆతిథ్యం ఇచ్చాడు.

రేపు అట్లీ దంపతులు తమ వసతిగృహంలో పండిత నెహ్రూకి ఆహ్వానిచ్చి విందుచేస్తారు. రేపు మధ్యాహ్నం కామన్వెల్తు వ్యవహారమంత్రి నోయెల్ బేకర్ తో పండిత నెహ్రూ సంభాషిస్తారు. అనంతరం బ్రిటిష్ పత్రికా సంపాదకులతో గోష్ఠి జరిపి ఒక రిద్దరు మిత్రులను కూడా కలుసుకుంటారు.

అణుశక్తి కంట్రోల్ సమస్య

సర్ బి. ఎన్. రావుగారి ప్రతిపాదన

లేక్‌సక్సెస్, నవంబరు 7: [అణుశక్తి కంట్రోల్‌పై అంతర్జాతీయ న్యాయశాస్త్ర సంఘం వివిధ దేశాలకూ వర్తించే ఒక ప్రత్యేక శాసనాన్ని తయారుచేయటం అవసరమని సమితి ఎడ్‌హాక్ రాజకీయ సంఘంలో భారతప్రతినిధి సర్ బెనిగల్ నరసింగరావుగారు చేసిన కొత్త ప్రతిపాదనను, వారి ప్రసంగాన్ని "ఆంధ్రపత్రిక" నిన్ననే ప్రకటించింది. ఈ ప్రసంగానికి ఈ వార్తను సంబంధించిన మిగతా భాగాలను, ఇక్కడ పొందుపరుస్తున్నాము.]

"మనం అందరికీ అనుకూలమైన ఒక ప్రణాళికను కుదుర్చుదుని, ఈ విషయంలో అంతర్జాతీయ న్యాయసూత్రాలు అభివృద్ధి చెందేటట్లు ప్రయత్నించకూడదా?

ఈ విషయం అణుశక్తిసంఘం కొంతవరకు కృషిచేసింది. కొన్ని నిర్ణయాలు తయారుచేసింది.

మనం ఆ నిర్ణయాలన్నీ ఒక ప్రకటనగా తయారుచేసి ఆ ప్రకటన ఐక్యరాజ్య సమితి సర్వసమావేశంలో ఆమోదించకూడదా? గత డిసెంబరులో మానవుల హక్కులకు సంబంధించిన ప్రకటన ఒకటి ఆమోదించబడింది. అలాగే అణుశక్తి విషయంలో కూడా చెయ్యవచ్చును.

దీనికి మనకు సులభమైనమార్గం ఒకటి ఉన్నది. అంతర్జాతీయ న్యాయసంఘం ఈ విషయంలో ఐక్యరాజ్యసమితి సర్వ సమావేశానికి ఒక ప్రణాళిక ప్రతిపాదించింది ఇది గత నవంబరులో జరిగింది.

ఐక్యరాజ్యసమితి సర్వసమావేశం అంతర్జాతీయ న్యాయసంఘాన్ని అణుశక్తి విషయంలో కూడా ఒక ప్రణాళికతయారు చెయ్యవలసిందని అడగవచ్చును. ఈ ప్రణాళిక అణుశక్తి సంఘంచేసిన సూచనలపై ఆధారపడి ఉండవచ్చును. ఈ విధంగా తయారుచేసిన ప్రణాళికను అన్నిదేశాలకు ఆమోదం తెలియజెయ్యవచ్చును.

దీనికి సంబంధించిన వివరాలన్నీ అణుశక్తిసంఘముచే ఇంతకుపూర్వమే తయారై సిద్ధంగా ఉన్నది. అణుశక్తి సంఘంచేసిన సూచనలు, రష్యా ప్రతిపాదనలు మొదలైనవన్నీ పరిశీలిస్తే మనం ఇంచుమించుగా ఈ క్రింది నియమావళి ఏర్పాటు చేసుకోవచ్చును.

(1) అణుశక్తి అభివృద్ధికి అంతర్జాతీయ ప్రాముఖ్యం ఏర్పడింది. అందుచేత అన్ని దేశాలు అణుశక్తిని అంతర్జాతీయ క్షేమానికి అనుకూలంగా అభివృద్ధి పొందించాలి. అందుచేత అన్ని దేశాలు ఈ విషయంలో అంతర్జాతీయ నిబంధనలకు లోబడి ప్రవర్తించాలి. ఏదేశము అణుశక్తి ఆయుధాలు తయారుచేయ్యరాదు. అణుశక్తి జాతీయ క్షేమాభివృద్ధికే ఉపయోగించాలి అంతర్జాతీయ నిబంధనను వ్యతిరేకించే దేశాలవల్ల అపాయం రాకుండా తగిన కట్టుదిట్టాలు చేసుకోవాలి.

(2) ఏ దేశంగాని, వ్యక్తిగాని, అణ్వాయుధాలు తయారుచేయకూడదు, వాడకూడదు.

(3) ఏ దేశము అణుశక్తిని సంఘక్షేమానికి తప్ప, మరియొక మారణ ప్రయోజనానికి వాడకూడదు.

ఇప్పుడు చెప్పిన మూడు సూత్రాలు అందరు అంగీకరించినవే. వీటిలో తగాదా విషయాలేవీ లేవు.

అయితే అణ్వాయుధాల బహిష్కారం ఎప్పటినుంచి ప్రారంభించాలనే విషయంలో అభిప్రాయభేదం ఉండవచ్చును. కాని ఈ బహిష్కారం ఉండాలని అందరూ అంగీకరిస్తారు.

ఒకవేళ ఈ పై ప్రకటన ఐక్యరాజ్యసమితి సర్వసమావేశంలో అందరు అంగీకరించి, ఆచరణలో పెట్టినట్లైతే, అణ్వాయుధాలు తయారుచేసే ఉద్దేశం లేనివారికి ఈ ప్రకటనవల్ల ఇబ్బంది ఏమీ ఉండదు. వారు వెంటనే ఈ ప్రకటన ఆమోదించి, వెంటనే దానిని ఆచరణలో పెట్టవచ్చును.

ఇంక మిగిలినవారి మాట. వీరి సంఖ్య చాలా స్వల్పము. వీరు అణుశక్తి విషయంలో అంతర్జాతీయ నిబంధనలు ఆచరణలోకి వచ్చే పర్యంతము అణ్వాయుధ బహిష్కరణం అమలులోకి రాకూడదనే ప్రత్యేక నిబంధనం ఒకటి కావాలని కోరవచ్చును.

వెంటనే ఒక నలభై దేశాలు ఈ ప్రకటనను ఆమోదించవచ్చును. కొన్ని దేశాలు కొన్ని ప్రత్యేక నిబంధనలతో ఈ ప్రకటనను ఆమోదించవచ్చును.

ఇలాగ చేసినా మనకు చాలా ఉపయోగం ఉన్నది. ఈ నలభై దేశాలు ఎప్పుడు అణ్వాయుధాలు తయారుచేయ్యాలని ప్రయత్నించే ప్రయత్నించవు. 40 దేశాలు ఈ ప్రకటనను అంగీకరించటంవల్ల ఈ విషయంలో అంతర్జాతీయ న్యాయసూత్రాలకు పునాదివేసినట్లవుతుంది.

ఈ విషయంలో పద్యాలూ ఒక్కసారి అంగీకరించారా? లేదా? అన్నది ప్రధానం కాదు. అంగీకారం కాదరలేదని చేతులు ముడుచుకొని కూర్చోవటంవల్ల ప్రయోజనం లేదు. ఒక్కసారిగా గట్టుపైకి రావటం లేదని మనం మెట్లెక్కటం మానివేస్తామా!

ప్రపంచంలో శాస్త్రజ్ఞులందరు అణుశక్తి అభివృద్ధికి ప్రయత్నించారు. వీరు ప్రజానాశనం ఎప్పుడు కోరలేదు. అందుచేత మనం అణుశక్తిని ప్రజాక్షేమం కోసం ఉపయోగించాలి. అందుకోసమే ఈ నేనీతీర్మానం అందరి ఎదుట ప్రవేశపెట్టాను." సర్ కాదల్ కెడోగన్ ఇంకా ఇలాగ అన్నారు. "ఈ విషయం అందరికీ తెలిసిందే. రష్యా తప్ప అన్ని దేశాలు అణుశక్తి విషయంలో అంతర్జాతీయ నిబంధనానికి అంగీకరించాయి. అంతర్జాతీయాధికారము, అజమాయిషీ ఈ విషయంలో చాలా అవసరమైనవి. రష్యా తప్ప అన్ని దేశాలు అంతర్జాతీయంగా చేసే అజమాయిషీకి అంగీకరించాయి.

రష్యా అధీనంలో ఉన్న దేశాలు, రష్యా కలిసి తాము అంతర్జాతీయాధికారము అంగీకరించక పోవడానికి ఏవేవో కుంటిసాకులు చెబుతూ ప్రచారం సాగిస్తున్నాయి. అయితే ఆ ప్రచారానికి ఎవరూ మోసపోరు."

సర్ కాదల్ ఆపిమ్మట తాము ఈ విషయంలో ఏవిధమైన రాజీ అంగీకరించబోమని చెప్పారు. అతి జాగ్రత్తగా అజమాయిషీ జరిగితే తప్ప శాంతి తీర్మానాలవల్ల ప్రయోజనం లేదని ఆయన అన్నారు.

అంతర్జాతీయ న్యాయసంఘానికి పనిలి చేయ్యాలని ఇండియా చేసిన ప్రతిపాదన కూడా సర్ కాదల్ అంగీకరించలేదు.

ఇండియా ఈ ప్రతిపాదన సదుద్దేశంతోనే చేసినదనీ అయితే తగిన అజమాయిషీ లేకపోతే న్యాయశాస్త్రం ఏమీ చెప్పలేదని ఆయన చెప్పారు.

తమ ప్రతినిధివర్గం అంతర్జాతీయంగా అణ్వాయుధాల నిషేధించాలన్న క్రిందటి కెనడాల ప్రతిపాదనను సమర్థించగలదని కూడా ఆయన అన్నారు.

ఆంధ్ర తుపాను సహాయక సంఘం

5 కోట్ల రూ॥ పెట్టుబడితో వెంటనే స్థాపించాలని డా॥ లంక సుందరంగారి సూచన

న్యూఢిల్లీ, నవంబరు 7: అయిదుకోట్ల రూపాయల మూలధనంతో ఆంధ్ర తుపాను సహాయక, పునరావాస సంఘమును తక్షణమే ఏర్పాటుచెయ్యాలని, ఇందులో మూడుకోట్ల రూ॥లు కేంద్రప్రభుత్వము, 2 కోట్ల రూ॥లు మద్రాసు ప్రభుత్వము భరించాలనీ డా॥ లంక సుందరంగారు సూచిస్తున్నారు.

ఈ ధనంలో అధికభాగం చిన్నవి, పెద్దవి అయిన నీటిపారుదల ప్రాజెక్టులకు వినియోగించాలనీ, దీనివలన వేలకొద్దీ నిరుద్యోగ వ్యవసాయ కార్మికులకు పనిపాటలు, జీవనోపాధి కలిగించినట్లవుతుందనీ, ఆయన వ్రాశారు. బహుముఖంగా పనిచేసే సహకార సంఘాలద్వారా కుటీర పరిశ్రమలను తిరిగి ఉద్ధరించాలనీ, ఈ చర్యలవలన ఖర్చుఅయ్యే డబ్బుకు ప్రతిఫలం వెంటనే ముట్టుతుందనీ, కృష్ణా, గోదావరి మండలాల్లో అప్పుడే తన నీడను ప్రసారిస్తున్న క్షామపిశాచం నిర్మూలం కాగలదనీ ఆయన అంటున్నారు.

"తుపాను అనంతరం 12 రోజులకు కూడ విజయవాడ-విశాఖపట్నం రైలు మార్గం బాగుచేయటానికి సాధ్యంకావటం లేదంటే ఎంతపెద్ద విధ్వంసం జరిగిందో ఊహించవలసి వుంటుంది. కృష్ణా, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల్లోనే 15 కోట్ల రూ॥ల నష్టమువాటిల్లినది. బీహారు భూకంపం, ఒరిస్సా వరదల సందర్భంలో చేసినట్లుగా, ఆంధ్రదేశాన్ని 6 వారాల్లో రెండోసారి ఊడ్చిపెట్టిన ఈ తుపాను నష్టానికి కూడా భారీఎత్తున సహాయాన్ని ఏర్పాటు చెయ్యాలి" అని డా॥ సుందరంగారు వ్రాశారు.

యలమంచిలి తాలూకాలో బాధితులకు సహాయం

యలమంచిలి: ఈ తాలూకాలో రివిన్యూ అధికారుల అంచనా ప్రకారం 30 వేలఎకరముల మెట్ట, పల్లము పూర్తిగా నీటమునిగి 70 వేల యిండ్లు నేల పాలయ్యెను. పశువులనష్టము అంచనా వేయుటకుకూడ వీలు కల్గలేదు. పట్టణకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను తాలూకా, పట్టణ వరద బాధితుల సహాయ్య సమావేశము జరిగి పూర్తిగా కష్టనష్టములు పడినవారిక్కి తాత్కాలిక సహాయ్యము గావించుచున్నది. ఈ సంఘ సమావేశమై వరద సహాయనిధిక్రింద 2 లక్షల రూపాయలు గ్రాంటు మంజూరుచేసి వరదలవలన గండ్లుపడిన పంట జలాధారములగు చెరువులు కాల్వలు వెంటనే మరమ్మతులు గావించవలసినదిగా ప్రభుత్వమును కోరిరి. ఈ పంచాయతీ

శాన్ ఫ్రాన్సిస్కోలో పండిట్ నెహ్రూ

శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారతీయులతో అక్టోబరు 31 న భారత ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ ఇష్టాగోష్ఠిగా సంభాషిస్తున్న దృశ్యం. —ఫోటో: ఐ. యస్. ఐ.

అదేరోజున కాలిఫోర్నియా విశ్వవిద్యాలయాన్ని సందర్శించి దాదాపు 10 వేలమంది విద్యార్థుల సమావేశంలో పండిట్ నెహ్రూ ఉపన్యసించారు. ఉపన్యాసానంతరం అధ్యక్షుడు స్ప్రౌలు, స్ప్రౌలు సతీమణి, గవర్నర్ ఎర్ల్ వారెన్ ప్రభృతులు పండిట్ నెహ్రూ.

భారతప్రధాని నెహ్రూగారు శాన్‌ఫ్రాన్సిస్కో వచ్చినప్పుడు కాలిఫోర్నియా గవర్నరు స్వాగతమిచ్చారు. చిత్రంలో నెహ్రూగారితో కాలిఫోర్నియా గవర్నరు (కుడిపైపున) ఉన్నారు.

తుపాన్ బాధితులకు ఆర్చిబాల్డ్‌నై విరాళం

మద్రాసు, నవంబరు 8: ఇంతకుముందు ఇంగ్లండు హైకమీషనరుగా ఉన్న సర్ ఆర్చిబాల్డు నై ఆంధ్రదేశంలో వరద బాధితులకు 5 వందల రూపాయలు విరాళంగా రాష్ట్రక్షేమాభివృద్ధి నిధికి ఇచ్చారు. మద్రాసుగవర్నర్ భావనగర్ మహారాజా అప్పుడే 5 వేల రూపాయలు విరాళం ఇచ్చిన విషయం ఇంతకు పూర్వమే ప్రకటింపబడినది.

బోర్డుకు ఉత్తరువునుకున్న కేషుగట్టె రైలువంతెన వద్ద గండ్లు పడి గ్రామమునకు నష్టము కల్గించుటచే సదరు గట్టె పక్కన గట్టు రైలువంతెన లకాయకు శ్మశానము వరకు రాతిగట్టు వేర్పించవలసినదిగాను కోరిరి. యిండ్లు కూలిపోయి, వరదలవలన కూలిపోయిన పెద్దపల్లి గ్రామస్థులు సుమారు 230 మందికి, ఒక్కొక్కరికి రు 20/-లు చొ॥న వెంటనే తహసీల్దారుగారు సహాయము గావించిరి. రామానాయుడుపాలెం తుంగలపాలెం గ్రామస్థులకు తాలూకా సప్లయి ఆఫీసరుగారు 2 రోజుల రేషను ఉచితముగా సొసగిరి.

నాలుగు తాలూకాలో రిలీఫ్ కమిటీలు

మలికిపురం: తుపానువల్ల కలిగిన నష్టాలను పరిశీలించుటకు, ఇండ్లు కూలిపోయి నిర్వాసితులుగా వున్నవారికి తాత్కాలికంగా భోజనసౌకర్యాలు కలుగచేయుటకు రాజోలు తహసీల్దారు మాధవరావు తాలూకా సప్లయి ఆఫీసరు గుండాబత్తుల సత్యనారాయణమూర్తిగారు తాలూకాలోని, వివిధ గ్రామాల్లోనూ పర్యటన చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో సైక్లోన్ రిలీఫ్ కమిటీలు ఏర్పాటుచేస్తూ వాటి ఆధ్వర్యాన నిర్వాసితులైనవారికి తాత్కాలికవసతి, భోజనసౌకర్యాలు ఏర్పాటు జరిగేటట్లు చూస్తున్నారు. ఇంతవరకు అంతర్వేదిపాలెం, కడలి శేర్లంకలలో అన్ని గ్రామాల్లోను రిలీఫ్ కమిటీలు ఏర్పాటైనట్లుగా తెలుస్తున్నది.

ఉప్పు కొరటంవల్ల సర్వవిధ నష్టానికి సంగ్రమైన కోస్తా గ్రామాల్లో బియ్యం దొరుకుట దుర్లభంగా వున్నది. ప్రజలు పూర్తిగా వస్తులతో ఉండవలసి వస్తున్నది. ఈ ప్రాంతాల్లో సప్లయి ఆఫీసరు గుండాబత్తుల సత్యనారాయణగారు పర్యటిస్తూ ఆయా గ్రామాలకు ప్రత్యేకంగా ధాన్యం పంపి కంట్రోలు రేట్లకు అమ్మించే ఏర్పాటు గావిస్తున్నారు.

కైకలూరు తాలూకా తుపాను బాధితుల సహాయ సంఘం

కైకలూరు: తహసీల్దారుగారు సి. రామశాస్త్రి గారు వారి అధ్యక్షత కైకలూరు తాలూకా తుపాను బాధితుల సహాయ సంఘము ఏర్పాటుచేసిరి. రాజనాల సుబ్బారావు, కోన్యాల పురుషోత్తం, వేంకటపతి నూకల లక్ష్మీనారాయణ మంతెన నాగరాజు, అల్లూరి నాగిరాజు నాగరంటి రామకృష్ణయ్య, యం. యస్. సోమశేఖర్, వర్ల ప్రభుత్వము సభ్యారాముడు, మంతెన ఆహోబలరావు లక్ష్మీ షేపాకోరం, డాక్టరు గౌసు మొహిద్దీన్.

రేడియో ప్రోగ్రాములు

నవంబరు 11 శుక్రవారం

మద్రాసు (ఎ)

ఉ 7-30 ఎస్. సుబ్బలక్ష్మి పాట. 8-0 ఆంగ్లమున వార్తలు. 8-15 ఉదయ సంగీతం. (తె) 8-30 మద్రాసు (బి) వలెను. 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 సినిమా రికార్డులు. 4-30 పాశ్చాత్య సంగీతం (రి)క్వెస్ట. 5-30 వి. పెరుందేవి పాట. 6-0 ఆంగ్లమున వార్తలు. 6-20 ఆర్. రాజగోపాలన్ పాట. 7-30 గీతమంజరి (రి) 7-45 జంత్రవాద్యమేళనం. 8-0 టి. పి. ఎస్. వీరాస్వామి పిళ్లె నాదస్వరం. 9-0 ఆంగ్లమున వార్తలు. 9-15 విశ్వవిద్యాలయాలకు ఆంగ్లప్రసంగం. 9-30 మద్రాసు (బి) వలె.

మద్రాసు (బి)

ఉ. 7-0 తెలుగున వార్తలు. 7-15 అరియకుడి రామానుజయ్యంగార్ రికార్డులు. 7-45 మద్రాసు (ఎ) వలె. 8-30 ఎన్. అంగముత్తు పిళ్లె నాదస్వరం. మ. 12-0 కార్మికుల కార్యక్రమం. 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకుదుస్తులు పాతివస్త్రములు. ప్రసంగం. కె. సుబ్రహ్మణ్యం. సాంకేతిక రోగములు. మరూచి రకములు, వ్యాధులు ప్రసంగం. 1-30 మద్రాసు (ఎ) వలె. 1-50 తెలుగున వార్తలు, 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు, వార్తావినిమయ, నా పరిచయ కథ. సాహిత్యవిమర్శ, ప్రసంగం. పాఠశాల దినచర్య. 4-0 ప్రాథమికపాఠశాలా విద్యార్థులకు. లలితకళలు, వాస్తు, ప్రసంగం. పి. సుబ్బరాయశాస్త్రి, పాటకథ. సముద్రము. సముద్రపక్షి. ఆరోగ్యసూత్రములు మొక్కు, డాక్టరుగారి ప్రసంగం. సా. 5-30 మద్రాసు (ఎ) వలె. 6-30 గానమంజరి (రి) 7-30 గ్రామస్థుల కార్యక్రమం గ్రామాలలో విద్యుచ్ఛక్తి. పరిశ్రమల పురోగతి లేదురా నిదురలోసంగతి. ప్రబోధగీతం. విశేషాలు. ప్రకటనలు, ధరలు, వాతావరణ వివరాలు. 7-0 తెలుగున వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. ఆసియాలో నవోదయంవ్యవసాయ కాభివృద్ధి ప్రసంగం కూలియస్సల కుటుంబ కను కవికొండల గేయం. 8 మద్రాసు (ఎ) వలె. 9-30 శ్రోతలు కోరిన పాటలు రికార్డులు. 10 కృష్ణలీలా తరంగములు మల్లికార్జునరావు.

విజయవాడ

ఉ 7 తెలుగున వార్తలు. 7-15 డి. కె. పట్టమ్మాళ్ రికార్డులు. 7-30 వప్పసోమేశ్వరరావు వీణ. 8 ఆంగ్లమున వార్తలు. 8-15 గీతావళి వారణాసి కామాక్షి. 8-30 టి. ఆర్. రామనాథభాగవతర్ పాట మ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 తారాపథం రికార్డులు. 1-30 ఆంగ్లమున వార్తలు. 1-50 తెలుగున వార్తలు. 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు. 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు. సా 5-30 వై. అప్పారావు క్లారినెట్ 6 ఆంగ్లమున వార్తలు 6-20 గీతావళి వారణాసి కామాక్షి 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసునుండి) 7 తెలుగున వార్తలు. 7-30 చిత్రవాణి రికార్డులు. 7-45 చారిత్రకాధారములు ఒక ప్రసంగం వి. వెంకటరావు 8 వప్పసోమేశ్వరరావు వీణ 8-30 టి. ఆర్. రామనాథ భాగవతర్ పాట 9 ఆంగ్లమున వార్తలు 9-15 కళేంద్ర మోక్షం పురాణకాలక్షేపం ప్రయాగ సంగమేశ్వరశాస్త్రి.

మందరా సుధరలు

మందరాసు, నవంబరు 9:

వేరుసెనగ: (581 కా 1-8 ఎప్పు కోస్తాగిడ్డంగులు) మెషీన్ (సేల్సుటాక్సుతో సహా) బజారు కొత్తది రు. 149, 150 వేరుసెనగనూనె ఎప్పుపెల్లర్ (వినరీజి) నవంబరు అండ్ డెలివరి రు. 327-8-0 328-0-0

ఒంగోలుపొగాకు (87 పౌన్లు కల దబ్బా) ఒకటికి రు. 34-12-9, కొచ్చిన్ 33-11-9 పైసాలు.

న్యూయార్కు దూది

న్యూయార్కు, నవంబరు 8:

డిసెంబరు 30.03 / 30.03 మార్చి 30.00 / 30.00 మే 29.91 / 29.91 జూలై 29.55 / 29.55 అక్టోబరు 28.06 / 28.05 డిసెంబరు 27.98/27.98 మార్చి 27.92/ బిడ్ 27.94 అసిక్కట్.

స్పాట్లింగ్	హాజరు	30.63
డిసెంబరు	(గరిష్ఠధర)	30.03
	(కనిష్ఠధర)	29.96

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం	వెల	31.03
కనిష్ఠ		30.04
,, ముగింపు	వెల	30.03
కనిష్ఠ		30.05

150 బస్తాల ధాన్యం దోపిడీ

ఏలూరు సమీపగ్రామాల్లో తిండికోసం బీదప్రజల తెగింపు

ఏలూరు, నవంబరు 8: ఏలూరుకు 5 మైళ్ళ దూరములో యున్న కొవ్వలి గ్రామములో, ఆ గ్రామస్థులైన నల్లవ పాలయ హాల్టీలు గ్రామ మైసూరులో సుమారు 150 బస్తాల ధాన్యమును దోచుకొనిపోయినట్లు వార్త చేరినది. ఆ గ్రామమునకు పల్లె విచారి చేరా నిన్న మధ్యాహ్నం కొందరు వారి జనులు, యితర కార్మికులు గ్రామస్థులైన ఆలను తిలని కొని తిండి ధాన్యంనకు అంత కండి లేక బాధపడుతున్నామనీ, గ్రామస్థులంతా ఏకరాని మరకం (నాడు తేరు) ధాన్యంబొప్పని పనూలు చేసి తమ కిచ్చి తమ ఆకలిబాధ మాన్పాలనీ అడిగి నటువుల్నా గ్రామస్థుల ధర్మం సమయంలో పై విధంగా నిర్బంధంగా పనూలు చేయుడకి కుదురదనీ ఎవరితోచినా వారు తప్ప కుండా సహాయం చేస్తామని చెప్పిరట. గతరాత్రి 10-30 గంటల ప్రాంతాన గ్రామ హరిజనులు సుమారు 500 మంది గుంపుగా బయలుదేరి గ్రామంలోని వల్ల పట్టి వున్న నాట్య, కలిపర రామచంద్రయ్య, లక్ష్మీనాగభూషణం, వెంకటకృష్ణయ్య మల్ల గార్ల ధాన్యపుకొట్లను పగులగొట్టి అందుండి సుమారు 72 బస్తాల ధాన్యం సంచులలోనూ కట్టలలోనూ ఎత్తుకుపోయినీ, ఇదిగాక 8 బస్తాల బిట్ట 4 బస్తాల తవుడు కూడ ఎత్తుకుని పోయిరని అదేసమయంలో సుమారు 500 మంది కోయలు, కాపు, కమ్మకులముల వంటి కార్మికులు అదే గ్రామపు కొత్త వూరి లోని వట్టిపట్ల నారాయణ, వడ్డపట్ల రామదాసు, జొన్ని కాని గంగమ్మగార్ల కొట్లు పగులగొట్టి అందుండి 80 బస్తాల ధాన్యం ఎత్తుకొని పోయిరనీ తెలిసినది. ఈ వర్తమానం తెలిసి తెల్లవారు ఝామున 4-30 గంటలకు ఏలూరు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ బి. నారాయణస్వామి నాయుడు సర్కిల్ ఇన్స్పెక్టరు బి. బి. రమణరావు, సబ్ఇన్స్పెక్టర్లు ఎ. ఎస్. రామారావు కె. వెంకటరత్నంగార్లు కొంతమంది రిజర్వు పోలీసులు ఆ గ్రామం వెళ్ళి, అచట పై విధంగా దోచబడిన ధాన్యంలో చాలా భాగం తిరిగి స్వాధీనం చేసికొనిరి. ఈ దోపిడిలో ఆటంకి పడ్డవోయిన, ఇగ్గి స్తులు కర్రలతో కొట్టబడిరని కూడ తెలిసినది. (స్వ. వి)

న్యూయార్క్‌లో పండిత్‌నెహ్రూ విశ్రాంతి

ఐడెల్‌స్మిత్ ప్రభృతులతో చర్చలు

న్యూయార్క్, నవంబరు 8: పండిట్ నెహ్రూ న్యూయార్కు వచ్చిన తరువాత ఈ రోజ మధ్యాహ్నం బాగా విశ్రాంతి తీసుకుని పలాహారా కాలక్షేపం చేశారు. ఈయన, రెస్ట్ సెంటు జనరల్ వాల్టర్ బెడ్డిల్ స్మిత్తుకు సంబంధించిన స్టీము లాంచిలో మాన్ హాటన్ ద్వీపానికి దూరంగా సాకొని హారం చేశారు. ఈ సాకొనిహారంవల్ల పండిట్ నెహ్రూకు, హడ్సన్ నదిలో నించి న్యూయార్కు నగర సౌందర్యం చూడటానికి వీలిచ్చింది.

పండిత నెహ్రూతో కూడా విజయలక్ష్మీ పండిట్, ఇందిరాగాంధి ప్రభృతులు ఉన్నారు. పండిట్ నెహ్రూ తమ సాకొనివిహారంలో గవర్నరు ఐలెండు దగ్గర ఆపి వేశారు. ఇది, అమెరికా ప్రథమ సైన్యానికి కేంద్రస్థానము. పండిట్ నెహ్రూ ఇక్కడ సైనిక నివాస గృహాలు, ఆస్పత్రి చూశారు.

అనంతరం పండిత నెహ్రూ స్వాతంత్ర్య విగ్రహం సమీపంలో కూడా సాకొనివిహారం చేశారు. ఇది హార్బరు ముఖద్వారంలో ఉన్నది.

జనరల్ బెడ్డిల్‌స్మిత్ అమెరికా ప్రథమ సైన్యానికి సర్వ సేనాని. ఈ సైన్యానికిగవర్నరు ద్వీపం కేంద్రస్థానము. సాకొనివిహారంలో పండిత నెహ్రూ లాంచిలో బెడ్డిల్ దంపతులతో విందారగించారు.

పండిత నెహ్రూ లాంచిమీద ఉండి న్యూయార్కులోని పంతేనలు మొదలైన ముఖ్యస్థలాలు సందర్శించారు. జనరల్ బెడ్డిల్ పండిత నెహ్రూ న్యూయార్కు నగరాన్ని అంత వివరంగా సందర్శించగలిగినందుకు పండిత నెహ్రూను అభినందించారు. ఆ తరువాత అందరు కొంచెం చీకటిపడేసరికి వాలి తిరిగి వచ్చేశారు.

పారిస్‌కు అచిసన్ ప్రయాణం

వాషింగ్టన్, నవంబర్ 7: అగ్రరాజ్యత్రయ విదేశాంగమంత్రుల సమావేశంలో పాల్గొనేనిమిత్తం అమెరికా విదేశాంగ మంత్రి డీన్ అచిసన్ నేడు విమానంలో పారిస్‌కు బయలుదేరి వెళ్ళారు.

శ్రీ డి. సుబ్రహ్మణ్యం, ఐ.ఎం. ఎ. యఫ్. ఐ.ఏ. ఎ.ఐ.ఏ. ఎస్. ఏస్., శ్రీ ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ కార్యదర్శిగారు బళ్లారికి ఇటీవలవచ్చినప్పుడు వారికచ్చట సన్మానం జరిగినప్పుడు తీసిన ఫోటో.

చక్కెర పరిశ్రమకు సహాయం

కాన్పూరులో విచారణ సమాప్తి

కాన్పూరు, నవంబరు 6: పంచదార పరిశ్రమకు సహాయం సాగించాలా అన్న విషయం గురించి టారిఫ్‌బోర్డు తరఫున బోర్డు అధ్యక్షుడూ, సభ్యుడూ అయిన జి. ఎల్. మెహతా, హెచ్. ఎల్. డె గార్లు కాన్పూరులో వారంరోజులు జరిపిన విచారణ నిన్న పూర్తిఅయింది. యు. పి. బీహారు ప్రభుత్వోద్యోగులూ, పంచదార సిండికేటు ప్రతినిధులూ, కాన్పూరు చక్కెర వర్తక సంఘంవారూ, ఇతర సంస్థలవారూ, ప్రసిద్ధ వ్యక్తులూ తమ అభిప్రాయాలు తెలిపారు.

వీరందరు తెలిపిన విషయాల సారాంశ మేమంటే, ఏదో రూపంలో పంచదార పరిశ్రమకు సహాయం జరగకపోతే చెరుకు ఉత్పత్తిదార్లు దెబ్బతింటారు; 17 ఏళ్ళుగా సహాయం జరుగుతున్నప్పటికీ ఈ పరిశ్రమకు స్థాయి చిక్కక, ఎక్కువ ఖర్చు తగ్గించుకోలేకపోవడం. దీనికి ప్రధాన కారణం చెరుకు ధర హెచ్చుగా ఉండడం, చెరుకు పరిశోధనల సమస్య గురించీ, దీనికంత కేంద్ర రాష్ట్రప్రభుత్వ రాజకులు వినియోగించడం గురించీ విచారణదారులు వ్యాన్నారు. ఏడాదికి మూడకాల చొప్పున రెండేళ్ళ పాటు చెరుకు మనుగు ధర తగ్గాలని బోర్డువారు నిరుడు చేసిన సూచన అమలు జరగలేదు.

ఇటీవల పంచదార గోల్మాలు సంక్షోభంలో పంచదార సిండికేటు బాధ్యతా, వ్యాపారస్థుల బాధ్యతా సమగ్రంగా చర్చించబడినవి. కిందటేడు, మిగిలిన రెండు, రెండున్నర లక్షలు టన్నుల పంచదార కూడా కొద్దివారాలలో లోటు కింద ఏవిధంగా మారిపోయినదీ చర్చించబడింది. ఈ సందర్భంలో సిండికేటుని బోర్డువారు విచారణ చేశారు. పంచదార కమిషనువారున్నూ, వివిధ ప్రభుత్వాల వారున్నూ పంచదార సిండికేటుపై ఆ భియోగాల విచారించడం గురించి భిన్నాభిప్రాయాలు తెలుసుకోబడినవి.

సిండికేటు గురించీన్నీ పంచదార పరిశ్రమకు సహాయం కొనసాగించడం గురించి తమ అభిప్రాయాలను యు. పి. ప్రభుత్వంవారు టారిఫ్ బోర్డుకు దాఖలు చేయగలరు.

కేవలం పంచదార పరిశ్రమకు సహాయంచేసి తద్వారా పంచదార పారిశ్రామికులు సరిదార కొరత పుట్టించి, ధరలు పెంచి, ప్రభుత్వ దేశాలకు సహితం విరుద్ధంగా పోయే పరిస్థితి కల్పించదని అనేక మంది బోర్డు వారితో అన్నారు.

సిండికేటును తొలగించాలని, వ్యాపారస్థులు, కొనగోలుదారులూ గట్టిగా వాదించారు. కేంద్రవిక్రయసంస్థ అవసరం లేదని వ్యాపారస్థులన్నారు. ఉత్పత్తిదారులు, శ్రామికులు, ప్రభుత్వము, ప్రజలు, ఈ వర్గాల ప్రతినిధులతో కూడిన కేంద్ర విక్రయసంస్థ ఉండాలని కొనగోలు దార్లన్నారు.

టారిఫ్‌బోర్డువారి ప్రధాన విచారణ బొంబాయిలో నవంబరు 28 నుండి ఒక వారంరోజులపాటు సాగుతుంది.

యాండూన్ తిరిగి బర్మాసేనల కైవశం

లండన్, నవంబరు 7: బర్మా ప్రభుత్వ సేనలు ఒక్క రాత్రి అంతా పోరాటం సల్పి ఇన్సీ యాండూన్ తిరిగి పట్టుకున్నాయి. ఇది రంగూన్ పడమటగా 40 మైళ్ళ దూరంగా ఉన్నది. ఇది బర్మా విప్లవకారుల ప్రధాన కేంద్రము. పైగా ఇర్రవాడీ నదికి భాగంలో ఉన్న ఒక దివ్యం ఎంతటి స్థలము. మిగిలిన ప్రభుత్వ సేనలు కొన్ని పియిజా మావా పట్టణం మీద హఠాత్తుగా దాడిచేశాయి. ఇది తెల్ల జెండా కర్నూలునుస్తు నాయకుడు ధాకిన్ ఫాన్ లాంగ్ కేంద్రస్థానము. ఇది రంగూన్‌కు ఉత్తరంగా 270 మైళ్ళ దూరంలో ఉన్నది. ప్రభుత్వసేనలు ఈ దాడిలో ఖైదుచేయబడ్డ ప్రభుత్వాధికారులను ఆ సేనలను విడిపించినాయట.

కరేన్ల కేంద్రమైన తంగ్ఫూలో ప్లేగు చాలా ఎక్కువగా ఉన్నదట జనం దీనికి భయపడి పారిపోతున్నారట. ఈ పట్టణం షాన్ రాష్ట్రాలకు ముఖ్యనగరము, ఈ నగరంలో సకల భారతీయులు కూడా ఉన్నారని తెలుస్తున్నది. ప్రభుత్వ సేనలు త్వరలోనే ఈ నగరంపై దండెత్తి గలవని తెలుస్తున్నది.

"భారతదేశానికి దురాక్రమణవాంఛలేమీలేవు"

భారత సర్వసేనాని కరియప్ప ప్రసంగం

పాట్నా, నవంబరు 7: నేటి రాత్రి ఇక్కడ రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగించుచూ భారత సర్వసేనాని జనరల్ కరియప్ప ఇలా అన్నారు:

"మనకు దురాక్రమణ వాంఛ లేమీ లేవు, కాని, దేశం యొక్క శాంతి భద్రతకు బలమైన సైన్యం వుండటం అవసరం. బలమైన సైన్యానికి బలిష్ఠులైన యువజనులున్నంత మాత్రం చేత చాలదు. తగిన సాధన సంపత్తి వుండాలి. మేధావులైన సైనికాధికారులు, కావాలి. అందుచేత చక్కని సైన్యం యేర్పడాలంటే విద్య, తెలివి తేటలు, క్రమశిక్షణ, నేతృత్వ శక్తి, పదుగురితో కలిసి గొట్టుగా పనిచేయగల సుహృదయం, సలాభాపేక్ష విరహితులై వుండటం ఈ ఉత్తమ సుగుణాలు కావలసి వస్తవి ఇవి దిక్కన అన్ని రంగాల్లోనూ అవసరమైనవే, సేనలో ఇవి మరింత ప్రధానం" అన్నారు.

ఇప్పుడు యువకులలో క్రమశిక్షణ చాలా లోపంగా వున్నది. తల్లిదండ్రులూ, ఉపాధ్యాయులూ విద్యార్థులు క్రమశిక్షణలో మెలిగేలా చూడాలి. సైన్యంలోకి క్రమశిక్షణగల యువకులు కావాలి గాని స్త్రీయుకులు చేసేరకం పనికిరారు.

ప్రజలు, అధికారస్థానాలి స్త్రీగాని తమ బిడ్డలను సైన్యంలోకి పంపటానికి ఇచ్చగించటంలేదు. తొలిలో సాధారణ సైనికులుగా చేరినవారు క్రమేపీ అధికార స్థానాలలోకి అభివృద్ధి చెందుతారు. మార్షల్ మాంట్‌గోమరీ, మార్షల్ స్లిం మొదలయినవారంతా ఆదిలో సాధారణ సైనికులుగా చేరినవారే, అన్నారు.

సైన్యంలో నియామకాలు చేస్తున్నప్పుడు ప్రతిభానంబర్లను ఆధారంచేసుకుని తీసుకుంటారుతప్ప సిఫారసులకు తావుండదు.

మనకు కావలసిన సైనిక పరికరాలనన్నిటినీ విదేశాలనుంచి తెప్పించుకుంటున్నాం వాటి నన్నిటినీ దేశంలో తయారుచేసుకోటానికి తగిన సదుపాయాలు కల్పించుకోవాలి.

సైన్యం కేవలం యుద్ధానికే కాదు. ఆహారోత్పత్తి మొదలైన సాంఘిక కార్యక్రమాలలో కూడా పాల్గొనవచ్చును. ఈ సంవత్సరం సైనికులు 8000 యెకరాల భూమిని సాగుకు తెచ్చారు. వచ్చే సంవత్సరం మరొక 10 లేక 15 వేల యెకరాలు సాగుకు తేవటానికి యత్నించుచున్నారు.

కర్నూలులో బీడీ కార్మికుల సమ్మె

కర్నూలు, నవంబరు 7: ఇక్కడ వున్న 16 బీడీ ఫ్యాక్టరీలలోని మొత్తం నయిబ్బమంది కార్మికులు, మా జీజి మెంటు లం తమ కోర్కెలు నెర వేర్చలేదని, నిన్న టినుండి సమ్మె చేస్తున్నారు. పరిస్థితి ప్రశాంతంగానే యున్నది. (స్వ. వి.)

లైసెన్సు గుమాస్తాల రిక్రూట్‌మెంటు

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు

మదరాసు, నవంబరు 8: డిపార్టుమెంటు అధికార్ల దగ్గరవుండే పర్సనల్ క్లర్కుల (టైపిస్టులు) పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా రిక్రూటు చేయబడుచున్నారు: శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి ప్రశ్నకు ఎభాఖామాత్యులు శ్రీ గోపాలరెడ్డిగారు జవాబు ఇచ్చిరి.

శ్రీ విశ్వనాథం: అటువంటి టైపిస్టులు ఎంతిమంది?

మంత్రి: సమాధానమునకు వ్యవధి కావలెను.

ప్ర: పనిఅంతా అంచలవారీగా నోట్లు వ్రాయుటయేగదా డిపార్టుమెంటు అధికార్లు వీరిని వినియోగించుచున్నారా?

జ: పని చేయించుచుందురు. తగినపని వుంటుంది.

సేల్సుటాక్సు వసూళ్లు.

సాధారణ విక్రయములపన్ను, ఎక్సైజు పన్నులమీద వచ్చే ఆదాయమును ఇండియా ప్రభుత్వపరం చేయవలచివారాయను మహమ్మద్ ఇబ్రహీం ప్రశ్నకు "లేదు" అని ఆర్థికమంత్రి జవాబు ఇచ్చిరి.

కంపైన్సరీ కళాశాల

రాష్ట్రములో పంచకళా కళాశాల స్థాపించే ఉద్దేశ్యం లేనని మంత్రి శాసనసభలో విద్యాశాఖ విషయము ... మహమ్మద్ ఇస్మాయిల్ ప్రశ్నకు ప్రజారోగ్యమంత్రి డా॥ రాజన్ జవాబిచ్చిరి.

1949 ఆగస్టులో కలరావల్ల చావులు

ప్రజారోగ్యమంత్రి డా॥ రాజన్ జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రశ్నకు జవాబు ఇచ్చుచూ 1949 ఆగస్టు నెలలో 2881 మందికి కలరా సోకి 1450 మంది మరణించిరని తెలిపిరి.

ఈ ప్రశ్నలకు సమాధానమిచ్చుచూ రాష్ట్రములో కలరా వచ్చుట, వ్యాప్తి గురించి పరిశోధన జరుగుచున్నదని మంత్రిగారనిరి.

రాష్ట్రఆదాయాభివృద్ధి మార్గములు

నేడు అసెంబ్లీలో ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు జనాబ్ మహమ్మద్ ఇబ్రహీం ప్రశ్నకు జవాబుగా ఇండియా ప్రభుత్వము రాష్ట్రార్థికములతో జోక్యం తీసుకొనుటలేదని చెప్పిరి.

ఇండియా ప్రభుత్వము ఆదాయములో పాలుగోరుటవలనగాని, వారి తరఫున విరామము ఏమీ లేకుండా హోగాను, మోటార్లు, రహదార్లు, పెట్రోలు రేషనింగ్ పనులు నిర్వహించమని కోరుటద్వారానూ రాష్ట్ర ఆదాయము, ఆర్థికములతో కల్పించుకుంటున్నమాట నిజమేనా, అయితే, మన ఖర్చును తగ్గించుటకు, ఈ ప్రభుత్వసూచన లేమియనే ప్రశ్నకు సమాధానమివ్వబడెను.

ఈ ఉపప్రశ్నకు జవాబు ఇచ్చుచూ ఇండియా ప్రభుత్వమువారు హోగాక్రింద చెల్లించు మొత్తమును రెట్టి చేసిరనియూ, ఈ మొత్తముతో తృప్తిపడవలెనని మంత్రిగారు తెలిపిరి.

ఉప్పుమీద పన్ను వేయకూడదాయని శ్రీ కోసలరాం ప్రశ్నించగా రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుని రూలింగు ననుసరించి ఈ పన్ను గురించి కేంద్రప్రభుత్వమునకు సిఫారసు చేయవలచలేదని మంత్రిగారనిరి.

రష్యాలో విప్లవదినోత్సవం

మాస్కోలో సైనిక విన్యాసాలు

మాస్కో, నవంబరు 7: అక్టోబరు విప్లవపు 32 వ వార్షికోత్సవ సందర్భాన మాస్కోలో ఈనేళ లెనిన్ సమాధి ఎదుట సైనిక వైమానిక విన్యాసాలు అట్టహాసంతో యథావిధిగా జరుపబడినవి.

జెట్ విమానాలదళాలు కొన్ని చెవులు చిల్లులు పడేటట్లు హోరుమని చప్పుడు చేసుకుంటూ ఎగిరివచ్చి త్రుటికాలంలో కనుమూపుమేరను దాటిపోయినవి. విమానాలు చాలా కిందుగా ఎగిరినప్పటికీ, వాటి ఆకారాన్ని కూడా స్పష్టంగా గోచరం చేసుకోడానికి వీలులేనంతి వేగంతో, అవి దృష్టిపథంలోంచి పరుగులెత్తి మాయమై పోయినవి. స్టాలిన్ కుమారుడైన వాసిలీ ఈ విమానదళాలకు నాయకత్వం వహించెను. ఇదే సమయంలో క్రెమ్లిన్ నుంచి 24 శతఘ్నులు ఒకదానివెంట ఒకటి నగరం దద్దరిల్లేటుగా గర్జించినవి. పెద్ద పెద్ద టాంకులు ముందునడుస్తూ దారితీయగా 10 లక్షలమంది ప్రదర్శనకారులు నగరంలోని రాజమార్గాలగుండా ఊరేగింపు జరిపిరి. ఈ ప్రదర్శనలకు విన్యాసాలకు ముఖ్యంగా ఉన్న భావం ఇది:- "మాబలం మీద మాకు విశ్వాసం ఉన్నది."

...లి ఉండవచ్చును.

విదేశాంగమంత్రి పదవినుండి మొలటోవ్‌ను తొలగించి ఆయనస్థానే విషిన్‌స్కీని నియమించినప్పుడు, మొలటోవ్ మీద రష్యన్ ప్రభుత్వానికి అనుగ్రహం తప్పి ఉండవచ్చుననీ, లేకపోతే రెండో పక్షం — ఆయన్ని అంతకన్న ప్రధానమైన ఇంకో పనికి-చైనాలో కమ్యూనిస్టు తంత్రాంగాన్ని నడిపడానికి నియమించి ఉండవచ్చుననీ పాశ్చాత్య పత్రికలు ఊహాగానం చేసినవి. పాశ్చాత్య పత్రికలు ఊహించిన రెండుపక్షాలలో మొదటి పక్షం నిజంకాదని ఇప్పుడు తేలింది. మొలటోవ్‌కు ఈ వార్షికోత్సవాలలో ఇవ్వబడిన ప్రాధాన్యాన్ని బట్టి స్టాలిన్ వారసత్వ పరంపరలో ఈయనకు చాలా అగ్రస్థానమే ఉన్నదని ఊహించబడుతున్నది. కాని ఆదివారంనాడు ప్రధానోపన్యాసం చేయడానికి స్థానిక మాజీ కార్యదర్శి యున్నా పాలిట్‌బ్యూరో సభ్యులలో పిన్నవాడున్నూ అయిన జార్జి మెలెంకోవ్‌ను నియమించడంవల్ల ఆయన ప్రతిష్ఠకూడా బాగా పెరిగింది. మెలెంకోవ్ నక్షత్రం కొన్ని రోజులుగా చాలా ఉచ్చదశలో ఉంది.

ఇండోనీషియాకు మార్షల్ సహాయం

హేగ్, నవంబరు 7: ...

గ్రామప్రాంతాలలో బ్యాంకింగ్ సౌకర్యాల అభివృద్ధిపరిశీలన

పురుషోత్తమదాస్ ఠాకూర్దాస్‌గారి అధ్వర్యాన ప్రత్యేకసంఘ నియామకం

సంస్థానకాంగ్రెస్ నాయకులతో మీనన్ చర్చలు

హైదరాబాద్, నవంబరు 7: ...

రాష్ట్రకాంగ్రెస్ సర్వసభ్య సమావేశం

విజయవాడ దుర్గాకళా మందిరంలో

దక్షిణాది ఆంధ్రుల భాషాభిమానం

పంచాయతీబోర్డు సభ్యుల గడువు పొడిగింపు

ధాన్యసేకరణ ధరల తగ్గింపు

రైతులకు ప్రభుత్వ విజ్ఞప్తి

జపాన్‌తో విడిగా సంధి ఒడంబడికకు బ్రిటిష్ ప్రభుత్వాలోచన

బ్రిటనులో రాజకీయవర్గాల అభిప్రాయం

లండన్, నవంబరు 7: ...

పోలెండుకు రష్యన్ సేనాని

రొకొసొవిస్కీ నియామకం

వార్సా, నవంబరు 7: ...

మెకార్థర్ వైఖరి

మీనన్‌తో స్వామీజీ సంభాషణ

సికిందరాబాద్, నవంబరు 8: ...

సంస్థానంలో ఆంధ్ర తుపాను సహాయ సంఘాలు

సికిందరాబాదు, నవంబరు 8: ...

5 గురు గ్రామస్థుల హత్య

కమ్యూనిస్టుల దురాగతం

సికిందరాబాద్, నవంబరు 7: ...

బావులకు సబ్సిడీ ఇచ్చే విధానం విరమణ

అసెంబ్లీలో రివెన్యూమంత్రి జవాబు

మదరాసు, నవంబరు 7: ...

విద్యార్థులు: రాజకీయ చర్యలు!

పంటభీమా పథకము

మంత్రి జవాబు

ఇరుకు ఉక్కు పరిశ్రమ దుర్వినియోగం

తెలుగుపాఠశాలకు సహాయం

మదరాసు, నవంబరు 7: ...

ఇరాకీ ప్రధాని రాజీనామా

బాగ్దాద్, నవంబరు 7: ...

పారిస్‌లో అట్లాంటిక్ రాజ్యాల సైనిక సమాలోచనలు

ప్రాంతీయ రక్షణ సమస్యలపై చర్చ

పారిస్, నవంబరు 7: ...

మందుల దుకాణముల తనిఖీ

మదరాసు, నవంబరు 7: ...

పాకిస్థాన్ గోధుమల నిరాకరణకారణం

ఇండియన్ డిప్యూటీ హైకమిషనర్ ప్రకటన

కరాచీ, నవంబరు 7: ...

ప్రజాశాంతిరక్షణ చట్టం అమలులో పోలీసు చర్యలు

శాసనసభలో విశ్వనాథం, కూర్మయ్యగారలవిరసన

మదరాసు, నవంబరు 8: నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరముల అనంతరం మొహిఉద్దీను కుట్టిగారు, మలబారు టెనన్సీ చట్టము సవరణ చేయుదుమని ప్రభుత్వం వారు చేసిన వాగ్దానం చెల్లించనందున, వారి చర్య చర్చించుటకు కార్యక్రమం నిలుపుచేయాలని ప్రతిపాదించిరి.

అధ్యక్షులు ప్రభుత్వంవారిచే చట్టములు చేయించుటకు నిర్బంధించుటకై అడ్జర్న్‌మెంటు ప్రతిపాదనలు చేయరాదని కామన్సుసభలోను, కేంద్రశాసనసభలో నిర్ణయించబడినందున, యీ ప్రతిపాదన అంగీకరించజాల ననిరి. గురువారం కూడ ప్రభుత్వ కార్యక్రమమే జరుగునని గోపాలరెడ్డిగారు ప్రకటించిరి.

ప్రజారక్షణచట్టము

తరువాతి ప్రజారక్షణచట్టముపై వి. ఐ. మునుస్వామిపిళ్ళెగారు చర్చను కొనసాగించుచు యీ చట్టము భూమిలేని హరిజన వ్యవసాయ కూలీలకు చాల కష్టములు కలిగించుచున్నదని, తిరుచునాపల్లి జిల్లాలో కొందరికి కలిగిన కష్టాలు వివరించిరి అమాయకులు హింసించబడకుండా చూడాలనిరి.

రజాఖానుగారు, న్యాయశాఖామంత్రిగారు ముందుగా శాసనసభలందు చట్టములు చేయక, ఆర్డినెన్సులు ముందుగ చేసి, తరువాత శాసనసభలో చట్టములు చేయుట పరిపాటయిందనిరి అందుకై హైకోర్టువారు మందలింపు చెప్పిరనిరి. న్యాయశాఖవారు ప్రభుత్వంవారికి సరిగా సలహా చేయడం లేదనిరి. ఇదివరకు 1947 చట్టము ఎట్లు అమలు జరిగిందో చూచి మరీ యీ చట్టము చేయుట అవసరము. చట్టంయొక్క లోపాల ననుసరించి అనేక హెబియసు కార్పసు అర్జీలు కోర్టులోవచ్చి, ప్రభుత్వంచే నిర్బంధింపబడినవారు విడుదల చేయబడిరి. కిట్టనివారి మాటవిని యీ చట్టంప్రకారం అమాయకుల నెందరినో కమ్యూనిస్టులని అరెస్టు చేయుచున్నారు. కాంగ్రెసు ప్రతికూలురందరిని ప్రభుత్వ ప్రతికూలురని చెప్పి, అరెస్టు చేయుచున్నారు. ఈ చట్టం ప్రకారం నియమింపబడిన సలహాసంఘం ఎన్నడు సమావేశం కాదు. ప్రభుత్వోద్యోగులు యిష్టవచ్చినట్లు యీ చట్టమును అమలు జరుపుచున్నారు. మలబారులో రెండు, విశాఖలో నొక కమ్యూనిస్టు దురాగతములు జరిగినందున యింత దారుణాధికారములుగల చట్టము చేయరాదు. మూడు నాలుగు నెలలక్రిందట యీ మంత్రిగారే కమ్యూనిస్టుల ప్రమాదం లేదనిరి. ఇపుడు కమ్యూనిస్టు పిశాచంచే పీడింపబడుచున్నట్లు మాట్లాడుచున్నారు. చట్టంలో నున్న లోపాలుగూడ యీ చట్టంప్రకారం గైకొన్న చర్యను రద్దుచేయలేరని 4 ఎ. క్లాజును ప్రవేశపెట్టిరి. ఇది హైకోర్టు నిర్ణయఫలితం కాబోలు. మలబారు స్పెషలు పోలీసువారు చేస్తున్న అరాజకాలనుగూర్చి ఏమి చెప్పరు కాని, కమ్యూనిస్టులపై నిందలు ప్రకటించుచుండగా, ప్రభుత్వంవారుకూడ ఖైదీలపై దౌర్జన్యం చేస్తున్నారు. అది కమ్యూనిస్టుల చర్యకన్నను హీనమైనది. మంత్రులు అనవసరమయిన పంచాంగములు చేయుదురు, ఒక స్తూపము తెరచుటలో ఒక పోస్టలు గూడులో చేస్తున్నారు. వారు మంత్రులుగా నున్నది అందుకు కాదు. ప్రజల కష్ట నష్టాలను తెలుసుకోవాలి.

న్యాయశాఖ మంత్రిగారు అన్ని విషయములు శ్రద్ధగ గమనించి ఆలోచిస్తారని నేననుకుంటాను. కాని, యీ చట్టము యిదివరకు అమలుజరిపినప్పుడు అన్యాయం జరుగకుండా చూచుకోవాలి దిగువ ఉద్యోగులు అన్యాయాలు చేస్తారనిరి. చట్టం సెలక్టుకమిటీకి పంపి వివరంగా చర్చించుట మంచిదని సవరణ ప్రతిపాదించిరి. అది బలపరుచబడెను.

కె. వరదాచారిగారు, చట్టమును బలపరచిరి. కమ్యూనిస్టులు రహస్యం కుట్రలు చేస్తున్నప్పుడు, ఆర్థికదుస్థితి ప్రబలియున్నప్పుడు, యిట్టి రక్షణచట్టములను శాసనసభ్యులు మనస్ఫూర్తిగ బలపరుచవలెననిరి. ఇటువంటి చట్టము అవసరములేని పరిస్థితులు తెచ్చిపెట్టాలి. ధరలు తగ్గించాలి. ప్రజల జీవితావసరాలు తగ్గించాలి. ఆ సమస్యయుండగ యీ రక్షణసమస్య పెద్దది కాదు. ఆర్థికదుస్థితి తొలగింపకున్నచో యీ ప్రభుత్వము యిప్పటికన్న ఎక్కువగా ప్రజాభిమానమును గోల్పోవును. అది చేసినప్పుడే యీ చట్టము చేయుటకు అధికారము అవకాశముండును. కేంద్రప్రభుత్వంవారు ఆహారధాన్యాల ధరలు 10% వంతు తగ్గించమంటే 8% వంతు మాత్రమే తగ్గిస్తామన్నారు. అరాచకానికి గల కారణమయిన ఆర్థికదుస్థితి తొలగించే చర్య ప్రభుత్వంవారు గైకొనవలెననిరి.

శ్రీ తె. విశ్వనాథంగారు, 4 వ ఎ. క్లాజులో చట్టంలోని లోపాలవల్లగూడ చట్టంప్రకారం గైకొన్న చర్య రద్దు కాదనుట సరికాదనిరి. హైకోర్టువారు లోపాలు చూపిస్తే, చట్టం సవరించుకోవాలిగాని, చట్ట విరుద్ధంగా పోలీసు ఉద్యోగులు చర్య గైకొనుటకు అవకాశమిచ్చు యిట్టి క్లాజు చట్టంలో నుండ రాదు, తొలగించాలనిరి. చట్టం వ్రాసేవారు సమర్థులుగా నుండాలి.

20 క్లాజులో రద్దయిన చట్టం ప్రకారం చర్యగైకొన్న ఉద్యోగులపై కోర్టులలో చర్య గైకొనరాదను క్లాజుండరాదనిరి. గా॥ మార్చిలోనైన 1947 లోప్రాతి చట్టమునందు గూడ యీ క్లాజు గలదు. క్షమాపణ అప్పుడు నాపదవి వేరు, మీ పదవి వేరు మీరు అట్లు మాట్లాడుట సబబు కాదు.

"మలబారు వలివేలు గ్రామాలలో పోలీసు ఉద్యోగులు చేసిన ఆఘాయిత్యాలు అశ్లీల చర్యలు, యీ సభలో స్త్రీలు లేకుండా వుంటే చెప్పేవాడను. ఉద్యోగులకు ఆధైర్యం యిటువంటి క్లాజులవల్లనే వచ్చింది. అట్టి ఉద్యోగులపై నేరారోపణలు వస్తే, పిచ్చి మదోద్రేకునివలె ప్రవర్తించి గ్రామాన్నంతా హింసించిన ఉద్యోగిని, యింకో చోటికి మార్పు మాత్రము చేసిరి. చట్టములు సక్రమముగ మర్యాదగా నుండాలి. అక్రమంగా ఉద్యోగులకు యిటువంటి రక్షణ నొసంగరాదు. 17 వ క్లాజులో యిచ్చిన రక్షణ చాలును. ఇంగ్లాండులో గూడ 1917 సం॥ రాజుగారు తప్పుచేసినా ... శిక్షార్హుడని కామన్సుల మార్చినప్పుడు మన రాష్ట్రంలో అన్యాయాలు చేసిన ఉద్యోగులకు యిట్టి రక్షణలు యివ్వరాదు. అని చెప్పి యీ చట్టములను బలపరుచుచు యీ రెండు ఆక్షేపణీయములు క్లాజులు తొలగించాలనిరి.

డా॥ కామయ్యలుగారు తమ దక్షిణ మండలములో గత రెండు మూడు నెలలలో కలిగిన కష్టాలులందు జరిగిన అన్యాయాలనుగూర్చి తెలిపిరి. పెద్దపసుపు యందు పోలీసులు ఒక కమ్యూనిస్టునారదు గ్రామంపై దాడి సలిపినందున, గ్రామస్థులు తిరుగబడినందుకు అందుచే 40 మందిని నిర్బంధించి పోలీసులు నానా హింసలు పెట్టగా గ్రామంలో పురుషులంతా పారిపోయిరి. కమ్యూనిస్టునాయకుడు గాయపడి తన అప్పత్రిలో చికిత్స నొందగా తాను అప్పగించితినని పోలీసులకు అనవసరంగా విశేషాధికారాలు యివ్వరాదనిరి. ప్రజలలో అసంతృప్తికి కమ్యూనిస్టుల ప్రచారానికి కారణములు యుద్ధంనుండి మరలివచ్చిన సిపాయిలు కల్గించుచున్నారనిరి. ఐ. ఎన్. ఏ. లు గూడ పనులులేక అల్లరులు చేస్తున్నారనిరి. వారు నిజంగా విప్లవకారులనిరి. ప్రభుత్వంవారు అట్టివారినిగూర్చి శ్రద్ధవహించాలి. ఆర్థిక దుస్థితి తొలగించాలి. అప్పుడు యిటువంటి చట్టములు అనవసరమగుననిరి.

కె. కూర్మయ్యగారు (మాజీ మంత్రి) నట్లాడుచు... బలపరచుచు కృష్ణాజిల్లాలో పోలీసులు అత్యాచారాలు యీ చట్టం పేరిట ఎక్కువయినవని హరిజన స్త్రీల మానభంగం చేసిరని చెప్పిరి. పోలీసులు హరిజనుల కుటీర సంఘాలకు వ్యతిరేకంగా నేదరి ప్రభుత్వ కార్యదర్శి బయలు చెప్పిరి. జిల్లాలో సంచారం చేస్తే, ప్రతివారు "యిందుకా మీ పార్టీకి ఓట్లు యిచ్చితిమి" అని హరిజనులంతా అడుగుచున్నారు. ఈ ఆరోపణలనుగూర్చి నే చేసిన ప్రకటన యిప్పటికి ప్రభుత్వంవారు కాదనలేదు. జిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహకసభ్యులు యిట్టి విషయాలు బయలుపెట్టి ప్రకటించగా, కమ్యూనిస్టులే యీ వార్తలు ప్రచారం చేయుచున్నారని మంత్రిగారనుట భావ్యంకాదు. ఆంధ్రదేశంలో ... యీ చట్టం ... ప్రత్యర్థులను అణచివేయుటకు పోలీసులను ఉపయోగించుచున్నారు. కాంగ్రెసు సేవాదళం పోలీసుతో చేరి హరిజనులను హింసించుచున్నారు.

తె. విశ్వనాథం – యీ సభలో ప్రాతినిధ్యంలేని సేవాదళాన్ని విమర్శించుట న్యాయమా?

కూర్మయ్యగారు – జరిగిన అన్యాయం చెప్పక తప్పదు. ఒక గ్రామ పంచాయితీవారు చేసిన తీర్మానముద్వారా సేవాదళము, ధాన్యముల అపహరణులుగ నుండి, హరిజన చేరిలను అన్యాయంగా దాడిచేయుచున్నారు. మలబారు స్పెషలు పోలీసులకు కృష్ణ ధాన్యములు బాగా మేపి, యీ పని చేయించుచున్నారు. ఇది శాంతిభద్రతలను కాపాడుటకేను. చట్టంలో యింకా కఠిన శాసనాలున్నా ఉండవచ్చు. కాని, వాటిని దుర్వినియోగం చేయకుండా మాపాలి ప్రజాప్రభుత్వం యిటిచర్యలను సహించ రాదనిరి. సివిలు లిబర్టీసు చట్టమును భంగం చేసిన వారిపై పోలీసులు చర్యగైకొనుట లేదనిరి. "రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గంలో పెద్దలే కమ్యూనిస్టులను దాచుచున్నారని చెప్పెదుంగుదును" అనిరి.

సభవారు ఫలహారములకు లేచిరి.

మధ్యాహ్నంచర్చ

తిరిగి మధ్యాహ్నం సమావేశమైనపుడు డిప్యూటీ స్పీకరు శ్రీమతి అమ్మన్న రాజాగారు అధ్యక్షత వహించిరి. ప్రారంభమున సభలో కోరం లేకపోయినది. అపుడు గంటను మ్రోయించి సభ్యులనుపిలిపించవలసి వచ్చెను.

మహమ్మదు అబ్దుల్లాగారు (నెల్లూరు) ప్రజాశాంతి రక్షణ బిల్లునుగూర్చి మాట్లాడుచు మా దేశంలో ప్రబలియున్న అస్థిర పరిస్థితులకు కారణములైన అసంతృప్తి దారిద్ర్యము, పలువిధములైన ప్రజల బాధలు రూపుమాపుటకు ప్రభుత్వమువారు యేమీ ప్రయత్నించకుండా పరిస్థితులగూర్చి అసంతృప్తిని ప్రకటించిన వారిని నిర్బంధములో మాత్రము ఉంచుటకు యీ శాసనమువల్ల విశేషాధికారములను గైకొనడం న్యాయముకాదనిరి. ప్రభుత్వంవారు మద్యనిషేధము మూలమున 17 లేక 18 కోట్ల రూపాయలు కోల్పోవుటకు బదులు ఆ మొత్తమును ప్రజల ఆర్థికస్థితి ఆరోగ్యము అభివృద్ధి పరుచుటకు ఉపయోగించుట సమంజసమగుననిరి.

శ్రీమతిలక్ష్మీ కరయ్యగారు బిల్లును బలపరుస్తూ రాష్ట్రంలో కమ్యూనిస్టుల అతి ఉపద్రవకరమైన చర్యలు రానురాను అధికమగుచుండుటవల్ల శాంతి రక్షణకు నకు యీ శాసనము చాలా అవసరమగుననిరి. కాని పోలీసులు తమకు యిచ్చే సాధికారములు కలవని ప్రజలను అతికఠినముగా బాధలు పెట్టుచున్న సందర్భములు యుంటున్నందున అట్టి పోలీసుల అత్యాచారాలు మాత్రం జరుగకుండా ప్రభుత్వంవారు తగు కట్టుదిట్టములు చేయవలెనని కోరిరి.

శ్రీ అనంతాచారిగారు మాట్లాడుచూ ప్రజాశాంతి రక్షణ చట్టములో పోలీసులకు విశేషాధికారాలు యివ్వబడియున్నవల వారి చర్యలను గమనించు చుండుటకు ప్రతి జిల్లాలో అనధికార సలహాసంఘాలు నియమించి పర్యవేక్షణ సాగించుట మంచిదని సూచించిరి.

అబుల్ సలాంగారు ప్రభుత్వమువారు అసెంబ్లీని పేరుమాత్రం సరకుచేయుట లేదన్నారు. అసెంబ్లీసభ నెన్న సమావేశం కానుండినను ఒకటిరెండు రోజులకైనను ఆగకుండా ప్రభుత్వము జనవసార ఆర్డినెన్సును జారీచేసియుండుట అందుకు నిదర్శనము. ఈ విధముగా అసెంబ్లీని సభవారు నిర్లక్ష్యము చేయుట అనేకమారులు జరిగియున్నదనిరి. ప్రజాశాంతి రక్షణపేర ప్రభుత్వమువారు అధికారుల అత్యాచారాలను ప్రోత్సహించుచున్నారని ఖండించిరి. కమ్యూనిస్టులు దేశంలో పరిస్థితులను ఆధారము చేసుకొని తమ పార్టీని బలపరచుకొనుచున్నారని ప్రభుత్వము ఊరక ఆరోపించుచున్నది గాని దేశములో పరిస్థితులను బాగుపరుచుటకు ప్రభుత్వము ఎంతవరకు శ్రద్ధవహిస్తున్నదని ప్రశ్నించవలసియున్నదనిరి. ఆంధ్రలో యిటీవల తుపానువల్ల అతి దారుణంగా ఆస్తి ప్రాణాలు నష్టమైనవని పత్రికలలో వార్తలు ప్రకటింపబడినప్పటికి మన ప్రధానిగారు మాత్ర ఆ వార్తలలో చాలావరకు అతిశయోక్తిగానున్నట్లు అభిప్రాయము వెల్లడించినారు. దేశంలో పరిస్థితిని గమనించి చక్కబెట్టుటకు యిట్టి నైఖరి యేమైనా ఉపయుక్తమగునా? ప్రధాని ఆంధ్రజిల్లాల వారు తుపానువల్ల యేవిధముగా బాధలకు గురైనారో తెలుసుకొనుటకు ఆ ప్రాంతాలలో పర్యటనచేయుటకుకూడా ఉద్దేశించకపోవుట సమంజసమేనా యనిరి.

శ్రీ కె. భాష్యంగారు ప్రజాశాంతి రక్షణచట్టం ఒకసంవత్సరంవరకు మాత్రమే యుండుటకు ప్రభుత్వము ఒప్పుకొనవలెననిరి.

శ్రీ టి. యస్. అవినాశిలింగంగారు బిల్లును బలపరుస్తూ కమ్యూనిస్టుల ఉద్యమమును అణచుటకు గట్టి చర్యలను ప్రభుత్వము తీసుకోనుట అవసరమైనను, ఉపద్రవములకు కారణములను తెలుసుకొని వాటిని నిర్మూలించుటకు ప్రయత్నించినప్పుడే సుస్థిరమైన శాంతి నెలకొల్పుటకు వీలగునుగాని యితరత్రా వీలుకాజాలదనిరి.

ఫెర్నాండెజ్ గారు బిల్లు బలపరచిరి.

శ్రీ డి. యస్. రామచంద్రరావుగారు ప్రజలు కలలుకనే రామరాజ్యమును స్థాపించుటకు కాంగ్రెస్ ప్రభుత్వము శక్తి వంచన నిజముగా ప్రయత్నించకపోతే దేశములో అస్థిర పరిస్థితులు అరాచకము ప్రబలుచునే యుండునని యీ సుస్థిరశాంతి నెలకొల్పుటకు కారణము అసంతృప్తిని ముఖ్యముగా తొలగించవలెనని కోరిరి.

శ్రీ గోవిందప్ప నాయర్ గారు బిల్లును బలపరుస్తూ కమ్యూనిస్టులు దౌర్జన్యమును పరికొల్పుచున్నారు. గనక వారిని అణచుటకు విశేషాధికారాలుగల యిట్టి శాసనములు ప్రభుత్వము గావించి అందుకు తగు చర్యలు తీసుకొనక తప్పదనిరి.

శ్రీ కామేశ్వరరావుగారు మాట్లాడుచూ ప్రజలలోని అసంతృప్తికారణములను తొలగించుటకు ప్రభుత్వము తమశక్తి కొలది మేలుచేయుచునేయున్నది కాని ఆశించదగినంతపని యింకా చేయజాలకున్నదనియు కమ్యూనిస్టుల ప్రమాదమును ప్రభుత్వము నిజముగా అరికట్టెంచినట్లయితే ప్రజల బాధలను సాధ్యమైనంతవరకు నివారించవలెనని కోరిరి.

శ్రీ హైదరాఖాన్ గారు ప్రజాశాంతి రక్షణచట్టమును వ్యక్తిగత స్వాతంత్ర్యమునకు భంగము కలుగకుండునట్లు అమలుపరుచుచుండవలెననిరి.

శ్రీ బాలకృష్ణన్, శ్రీ ఈశ్వరన్ గార్లు బిల్లును బలపరచిరి.

అంతటితో సభ మరునటి రోజుకు వాయిదాపడెను.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T. Madras.